Follow: @ANNTELUGU
12-08-2026
ANN తెలుగు
# మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 219 పేజీలు-08 వెల-రూ.1
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌పై
# కేసు నమోదు

**విశాఖపట్నం, మహా :** బిగ్‌బాస్ విజేత, ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌తోపాటు మరో 15 మందిపై విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. రాహుల్ సిప్లిగంజ్ బావమరిది పెళ్లి పేరుతో తనను మోసం చేశాడంటూ ఓ యువతి ఎంవీపీ కాలనీ పోలీసులను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును మహిళా పోలీస్ స్టేషన్‌కు ఎంవీపీ కాలనీ పోలీసులు బదిలీ చేశారు. రాహుల్ సిప్లిగంజ్ బావమరిది కర్వారపు రాహుల్ రెడ్డిపై బాధితురాలు తీవ్ర ఆరోపణలు చేశారు. వివాహం చేసుకుంటానని నమ్మించి తనను శారీరకంగా వాడుకొని మోసం చేశాడని ఆ ఫిర్యాదులో స్పష్టం చేశారు. అలాగే బెదిరింపులు, పరువు నష్టం, దొంగతనంతోపాటు తన ప్రాణాలకు ముప్పు పొంచి ఉందంటూ ఆ ఫిర్యాదులో యువతి పేర్కొంది. ఇక ఈ కేసులో ప్రముఖ అడ్వకేట్ గీతా ప్రసన్న చందన, ఆమె భర్త శివ నారాయణ, జర్నలిస్టులు నరేష్, ఉదయ్, సాయిరాంతోపాటు సువర్ణ, హరిణ్య రెడ్డి, కార్తీక్, కేఆర్ రెడ్డిలపై కూడా కేసు నమోదు చేశారు. మరోవైపు 2026 మార్చి 10వ తేదీన కేవలం రాహుల్ రెడ్డిపై మాత్రమే నగర పోలీస్ కమిషనర్‌కు యువతి ఫిర్యాదు చేసింది. దాదాపు మూడు నెలల తర్వాత జూన్ 11వ తేదీన మరో 11 మంది పేర్లను చేర్చుతూ రెండో ఫిర్యాదు యువతి ఇచ్చింది. రాహుల్ రెడ్డి నుంచి బాధితురాలు రూ. కోటి డిమాండ్ నెరవేరక పోవడంతోనే ఈ ఫిర్యాదు చేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. మూడు నెలల్లో నిందితుల సంఖ్య పెరగడంతోపాటు ప్రముఖుల పేర్లు వినిపించడంతో.. పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**టాప్ న్యూస్**



### కోకాపేటలో ట్రంప్ టవర్స్
- 65 అంతస్తులతో భవంతి ..పెంట్ హౌస్ ధర రూ.62 కోట్లు
- భూమిపూజకు డొనాల్డ్ ట్రంప్ కుటుంబసభ్యులు

04

### నేను అమ్ముడు పోలేదు
- మంత్రులు ఫోన్ లు ఎత్తడం లేదు
- మాజీ స్పీకర్ పోచారం నిర్వేదం



02

### డ్రామాలొద్దు.. పని చూసుకో
- త్రిష వరుస పోస్టులు
- మంచిగా ఉండండి.. మంచే చేయండి అంటూ హితవు
- ఉదయ్ నిధికి ఇన్ డైరెక్ట్ వార్నింగ్



02

# ఓల్డ్ సిటీ మెట్రో పనుల్లో వేగం పెంచండి







### వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలి

### రద్దీకి అనుగుణంగా కొత్త కోచ్‌లు కొనుగోలు చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ మెట్రోరైలు రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ పై సీఎం ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాతబస్తీ మెట్రో పనులపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ పొడవునా రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ కారిడార్ లో మెట్రో

మిగతా 2వ పేజీలో



# ఇంత నిర్లక్ష్యమా..?

### ఇరిగేషన్ అధికారుల కనుసన్నల్లోనే నాలా ఆక్రమణలు!

**రాత్రింబవళ్లు యథేచ్ఛగా కొనసాగుతున్న నిర్మాణ పనులు ...!**

- ఫిర్యాదులు అందుతున్నా చర్యలు శూన్యం...!
- ఇరిగేషన్ అధికారుల హామీలు ఏమయ్యాయి..?
- హైడ్రా బుల్డోజర్లు ఎక్కడ..?
- పర్మిషన్లు రద్దు చేయాలంటూ వరద బాధితుల డిమాండ్...!

02

పోచారం డివిజన్ జోడిమెట్లలోని నాడెం చెరువు నాలాపై అక్రమ నిర్మాణాల వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. కొంతమంది బిల్డర్లు నిబంధనలను తుంగలో తొక్కి నాలాను నిలువునా మింగేస్తున్నా.. ఇరిగేషన్ అధికారులు కళ్లున్నా కబోదుల్లా వ్యవహరిస్తుండటంపై స్థానికులు మండిపడుతున్నారు.'మహా' దినపత్రిక బరితెగించిన అక్రమాలను సాక్ష్యాలతో సహా బట్టబయలు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎలాంటి చలనం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ డిఈఈ ఆంజనేయులు స్పష్టం చేసినప్పటికీ.. ఆ మాటలకు భిన్నంగా రాత్రింబవళ్లు యథేచ్ఛగా నిర్మాణ పనులు కొనసాగుతుండటం అధికారుల తీరుపై బహిరంగ విమర్శలు యక్తమవుతున్నాయి.నాలాపై అక్రమ నిర్మాణాలు జరుగుతున్న విషయం అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ, నిర్మాణ పనులు మాత్రం ఆగకపోవడం గమనార్హం. పగలు మాత్రమే కాదు.. రాత్రివేళల్లోనూ పనులు కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను నిలిపివేయాల్సి ఉన్నా, ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో చర్యలు లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### 3.43 కోట్ల మందికి
# 'స్మార్ట్' ఆహార భద్రత

- ఆగస్టు 15న సంగారెడ్డి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సీఎం రేవంత్ శ్రీకారం
- రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏకకాలంలో కార్యక్రమాలు
- 1.06 కోట్ల కార్డులు.. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం
- 2025 జనవరి 26 నుంచి కొత్తగా 16.32 లక్షల ఆహార భద్రత కార్డులు
- ఏర్పాట్లపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష

04



# బడ్జెట్ కాదు
### కంటెంటే సినిమాకు అసలైన బలం.

- కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినంత మాత్రాన పెద్ద సినిమా కాదు.
- నిర్మాత పెట్టే ప్రతి పైసాకు విలువ ఇవ్వాలి.
- మెగాస్టార్ చిరంజీవి

08



### సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదం
# .. ఏడుగురి మృతి

04



# ఔషాపూర్‌లో భారీ షెడ్డు నిర్మాణం...!

02

**కన్వెన్షన్ హాలా ..? 20 గదుల హోటలా..?**

- కేడీఆర్ కన్వెన్షన్ అనుమతులపై వెల్లువెత్తుతున్న సందేహాలు..!
- హెచ్ఎండీఏ పత్రాల్లో భిన్న వివరాలు...!
- అనుమతులు ఒకలా.. నిర్మాణం మరోలా..?
- సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణాలు..?
- ఫైనల్ బిల్డింగ్ పర్మిషన్ లేకుండానే నిర్మాణ పనులు..!
- క్షేత్రస్థాయిలో హెచ్ఎండిఏ పర్యవేక్షణ ఏది ...!

# ఏపీలో తల్లీబిడ్డల సురక్షిత ప్రయాణానికి కొత్త శకం

- 300 ఆధునిక తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల ప్రారంభం

04





# కోకాపేటలో ట్రంప్ టవర్స్

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్‌లో మరో అతిపెద్ద రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ ప్రారంభం కాబోతోంది. కోకాపేటలోని గోల్డెన్ మైల్ రోడ్డులో ట్రంప్ టవర్స్ ఏర్పాటు కానున్నాయి. ట్రంప్ ఆర్గనైజేషన్, ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ సంస్థలు సంయుక్తంగా వీటి నిర్మాణ బాధ్యతలు చేపట్టనున్నాయి. మొత్తం 65 అంతస్తులతో రెండు టవర్ల నిర్మాణం జరగనుంది. అతి ఖరీదైన 450 ఫ్లాట్లు ఉండనున్నాయి. ట్రంప్ టవర్స్‌కు ఇప్పటికే రెరా అనుమతులు ఇచ్చింది. ఈ టవర్ల ఎత్తు 240 మీటర్లు ఉంటుంది. ఇవి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఎత్తయిన టవర్లుగానూ, భారతదేశంలోనే అత్యంత ఎత్తయిన ట్రంప్ టవర్లుగానూ నిలవనున్నాయి. దీనికి సంబంధించి త్వరలో జరిగే భూమి పూజకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. మూడేళ్లలో నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ సంస్థలు వెల్లడించాయి. ముంబయికి చెందిన ట్రిబెకా డెవలపర్ ట్రంప్ బ్రాండ్‌తో నిర్మాణాలు చేపడుతోంది. ట్రంప్ టవర్స్ పేరుతో దేశంలో ఇప్పటికే 8 ప్రాజెక్టులు ప్రకటించింది. పుణె, ముంబయి, కోల్‌కతా, గురుగ్రామ్‌లో నాలుగు ప్రాజెక్టులను పూర్తి చేసింది. దక్షిణ భారతంలో తొలిసారిగా హైదరాబాద్‌లో ట్రంప్ టవర్స్‌ను నిర్మించబోతోంది.

**ఒక పెంట్ హౌస్ రూ.62 కోట్లు**

హైదరాబాద్‌లో ఒక ప్రాజెక్ట్ చేపట్టాలని తాము ఎప్పటి నుంచో అనుకుంటున్నామని, అది ఇప్పటికి సాకారమవుతోందని ట్రిబెకా డెవలపర్ వ్యవస్థాపకుడు కల్పేశ్ మెహతా పేర్కొన్నారు. భూమి ధర మినహాయిస్తే ఈ ప్రాజెక్ట్‌కు రూ.1700 1800 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. విక్రయం ద్వారా రూ.3500 కోట్ల నుంచి రూ.4200 కోట్ల మేర ఆదాయం సమకూరొచ్చని పేర్కొన్నారు. ఇందులో పెంట్ హౌస్‌ను గరిష్ఠంగా రూ.62 కోట్లకు విక్రయించినట్లు వెల్లడించారు. "ఈ ప్రాజెక్టు మొత్తం నాలుగు ఎకరాల్లో చేస్తున్నాం. 22 లక్షల స్క్వేర్ ఫీట్ ఇది. మొత్తం 65 అంతస్తుల్లో 450 ఫ్లాట్లు ఉంటాయి. పైకి వెళ్లేకొద్దీ సైజ్ పెరుగుతుంది. కొన్ని పెంట్ హౌస్‌లు 12 వేల నుంచి 30 వేల స్క్వేర్ ఫీట్ ఉంటుంది. 30 వేల స్క్వేర్ ఫీట్ పెంట్ హౌస్‌ను ఒక ఫ్యామిలీ రూ.62 కోట్లకు కొన్నది. రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్లకు అపార్ట్‌మెంట్ అమ్మే స్థాయికి హైదరాబాద్ వచ్చింది" అని ఐరా రియాల్టీ ఎండీ నర్సిరెడ్డి అన్నారు.

## నేను అమ్ముడుపోలేదు

**కామారెడ్డి, మహా :** ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్న తెలంగాణ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవైపు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పట్ల విధేయత చూపిస్తూనే, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో తనకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఆయన పశ్చాత్తాప వ్యాఖ్యలు చేశారు. కామారెడ్డి బీర్కూర్ మండలం మంజీరా నది చెక్ డ్యాం వద్ద తన అనుచరులతో కలిసి పోచారం శ్రీనివాసరెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దీనిలో భాగంగా పార్టీ ఎందుకు మారాల్సి వచ్చిందో కార్యకర్తలకు వివరించారు. 'మంత్రి పదవి కోసమో, డబ్బుల కోసమో పార్టీ మారలేదు. కేసీఆర్‌ను మోసం చేసి పార్టీ మారడం ఇష్టం లేదని చెప్పాను. కండువా కప్పుకుంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇస్తామంటే తప్పని పరిస్థితుల్లో కండువా కప్పుకున్నా. 6 నెలల్లో పెండింగ్ పనులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సీఎం చెప్పినా మంత్రులు నా ఫోన్ ఎత్తడం లేదు. నేను అమ్ముడు పోలేదు, నియోజకవర్గ అభివృద్ధి కోసం కండువా కప్పుకున్నాను. పాత కాంగ్రెస్ నాయకులు నేను రావడాన్ని స్వాగతించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు 90 శాతం మంది నాతో వచ్చారు. ఇదంతా నియోజకవర్గం అభివృద్ధి కోసమే. కేసీఆర్‌ను మోసం చేయాలనుకోలేదు. అన్నం పెట్టిన వాళ్లను ఎప్పుడూ మర్చిపోను. కేసీఆర్ హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి జరిగింది. ఇప్పుడు నిధులు అడుగుతుంటే ఎవరూ స్పందించడం లేదు' అని పేర్కొన్నారు.

## ఓల్డ్ సిటీ మెట్రో పనుల్లో వేగం పెంచండి

(మొదటి పేజీ తరువాయి )

పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని తెలిపారు. మెట్రో విస్తరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ మెట్రోకు రోజురోజుకు రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణీకుల రద్దీకి తగినట్టుగా మెట్రో రైల్‌కు అదనపు బోగీలను జత చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి మెట్రో రైల్ కోచెస్ ను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మెట్రో ఫేజ్ 2 లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ కారిడార్ కోసం ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రోను సంప్రదించి అవసరమైన సలహాలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**డిసెంబర్ లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్**

డిసెంబర్ లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. సమ్మిట్ నిర్వహణకు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపార రంగంలో వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్ లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది నిర్వహించిన సమ్మిట్ లో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పురోగతికి సంబంధించి పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, ప్రభుత్వ సలహాదారులు రామకృష్ణారావు, ఎన్వీఎస్ రెడ్డి, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంత నిర్లక్ష్యమా..?

**మహా, సిటీ బ్యూరో :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, ఘట్కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ జోడిమెట్ల చౌరస్తాలో నాడెం చెరువు నాలాపై కొనసాగుతున్న నిర్మాణాల వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి చర్చనీయాంశంగా మారింది. నాలా ఆక్రమణలు, నిర్మాణాలపై స్థానికుల నుంచి వరుసగా ఫిర్యాదులు వస్తున్నా.. సంబంధిత శాఖలు ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రకృతి ప్రసాదించిన వరద కాలువలను రక్షించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించి, అక్రమార్కుల కాసుల కక్కుర్తికి ఇరిగేషన్, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు నిలువునా వత్తాసు పలుకుతున్నారని వారు వాపోతున్నారు.నిబంధనల ప్రకారం నాలాలకు ఇరువైపులా కచ్చితంగా బఫర్ జోన్ వదిలిపెట్టాలి. కానీ, ఇక్కడ ఏకంగా నాలా గర్భాన్నే మింగేస్తూ, ప్రవాహ మార్గాని మళ్ళించి బహుళ అంతస్తుల వాణిజ్య సముదాయాలు వెలుస్తుండటం గమనార్హం.పత్రికల్లో వార్తలు వస్తున్నా, సంబంధిత శాఖలకు ఫిర్యాధులు వెళువెత్తినా ఏ ఒక్క అధికారీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఉన్న లోపాయికారీ ఒప్పందాలు ఏమిటో అందరికీ అర్థమవుతూనే ఉంది. పైకి పారదర్శకత, నిజాయితీ అంటూ ఉపన్యాసాలు దంచే ఇరిగేషన్ శాఖ పెద్దల కనుసన్నల్లోనే ఈ నాలాలపై అక్రమ నిర్మాణాలు నిరాటంకంగా జరుగుతున్నాయని లంచాల మత్తులో జోగుతున్న అధికార గణం, బిల్డర్ల అక్రమ సామ్రాజ్య విస్తరణకు పరోక్షంగా పూర్తి రక్షణ కల్పిస్తోందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.









**రాత్రింబవళ్లు.. యుద్ధప్రాతిపదికన అక్రమ నిర్మాణాలు!**

పత్రికా కథనాలతో ఎక్కడ తమ అక్రమ కట్టడాలకు బ్రేక్ పడుతుందోనని భయపడిన బిల్డర్లు.. ఇప్పుడు పనుల వేగాన్ని రెట్టింపు చేశారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా రాత్రింబవళ్లు యథేచ్ఛగా నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారు. పగటిపూట లోపలి భాగంలో గుట్టు చప్పుడు కాకుండా పనులు చేస్తుండగా, రాత్రి వేళల్లో భారీ క్రేన్లు, జేసీబీలతో నాలా రూపురేఖలను మార్చేస్తున్నారు. చీకటి పడితే చాలు ఇక్కడ అక్రమ నిర్మాణాల జోరు పీక్ స్టేజ్ కి చేరుతోంది. అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడంతో, బిల్డర్లకు లైసెన్స్ దొరికినట్లయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు..

**నాడు అక్రమం.. నేడు సక్రమమా?**

ఈ నాలా ఆక్రమణల వ్యవహారంలో ఇరిగేషన్ శాఖలోని అసలు రంగు బయటపడింది. గతంలో ఇక్కడ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేసిన పరమేష్.. సదరు బిల్డర్లు నాలాను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని క్షేత్రస్థాయి పరిశీలనలో తేల్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందున ఎట్టిపరిస్థితుల్లోనూ వీరికి నిర్మాణ అనుమతులు ఇవ్వలేమని ఖరాకండిగా తిరస్కరించారు. కానీ, ఆ తర్వాత వచ్చిన ఏఈ మాత్రం రూల్స్ అన్నింటినీ తుంగలో తొక్కారు. లంచాల పర్వానికి తలొగ్గి, నాలా ఉనికిని దాచిపెడుతూ రాత్రికి రాత్రే అక్రమంగా జారీ చేయడం స్థానికంగా పెను సంచలనం సృష్టిస్తోంది. "నాడు పరమేష్ ఉన్నప్పుడు అక్రమమైన నాలా.. నేటి అధికారి రాగానే సక్రమంగా ఎలా మారింది? నాలా స్థలం ఏమైనా పక్కకు జరిగిందా? లేక అధికారుల జేబులు నిండాయా?" అని స్థానికులు కడిగిపారేస్తున్నారు.

**అక్రమ పర్మిషన్లు రద్దు చేయాలి..**
**హైడ్రా బుల్డోజర్లు దిగాల్సిందే!**

గత వర్షాకాలంలో వరదలతో తీవ్రంగా నష్టపోయిన జోడిమెట్ల ప్రాంతంలోని పలు కాలనీల వాసులు, బాధితులు నాడెం చెరువు నాలాపై కొనసాగుతున్న నిర్మాణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలా ఆక్రమణలు, నీటి ప్రవాహ మార్గాల మళ్లింపు భవిష్యత్తులో ముంపు ముప్పును మరింత పెంచే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నాలా పరిధిలో నిర్మాణాలకు అనుమతులు ఎలా మంజూరయ్యాయనే దానిపై సమగ్ర విచారణ జరిపించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరైనట్లు తేలితే సంబంధిత ఎన్ ఓ సిలు, నిర్మాణ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని కోరుతున్నారు. అనుమతుల జారీ ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**"నాలాలను ఆక్రమిస్తూ భారీ నిర్మాణాలు చేపడుతున్నా హైడ్రా ఎందుకు స్పందించడం లేదు..?**

పేదల ఇళ్ల విషయంలో వేగంగా చర్యలు తీసుకునే యంత్రాంగం.. ప్రజల భవిష్యత్తుకు ముప్పుగా మారే నాలా ఆక్రమణల విషయంలో ఎందుకు ఆలస్యం చేస్తోంది..?" అంటూ వరద బాధితులు ప్రశ్నిస్తున్నారు.ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే ఈ వ్యవహారాన్ని పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు ఉన్నట్లు తేలితే చర్యలు తీసుకుంటామని, అవసరమైతే అనుమతుల రద్దు కోసం హెచ్ఎండీఏకు లేఖ రాస్తామని ప్రకటించిన నేపథ్యంలో.. ఆ హామీని తక్షణమే అమలు చేయాలని బాధితులు కోరుతున్నారు.రాత్రింబవళ్లు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను నిలిపివేయాలని, నాలా అసలు హద్దులను గుర్తించి ఆక్రమణలను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోకపోతే.. వరద బాధితులు, స్థానిక ప్రజలను సమీకరించి ఇరిగేషన్ కార్యాలయం ఎదుట నిరసన చేపడతామని బాధితులు హెచ్చరిస్తున్నారు. నాలాలను కాపాడి సహజ నీటి ప్రవాహ మార్గాలను పునరుద్ధరించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు.




## డ్రామాలొద్దు.. పని చూసుకో త్రిష వరుస పోస్టులు

### ఉదయ్ నిధికి ఇన్ డైరెక్ట్ వార్నింగ్

**చెన్నై, మహా :** తమిళనాడు రాజకీయాల్లో ప్రకంపనలు రేపిన ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో నటి త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో చేసిన పోస్టులు వైరల్‌గా మారాయి. ఉదయనిధి వ్యాఖ్యలపై ఆమె నేరుగా స్పందించకపోయినా.. వరుస పోస్టులతో పరోక్షంగా ఆయనకు సమాధానం ఇచ్చారా? అనే చర్చ మొదలైంది. తన అమ్మమ్మ 98వ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన ఫొటోలను త్రిష ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పంచుకుంది. వాటితో పాటు కొన్ని సందేశాలను కూడా షేర్ చేసింది. "ఈ వయసులోనూ డ్రామాలు చేయడం ఏంటి? నీ పని నువ్వు చూసుకో.. డబ్బు సంపాదించుకో.. ప్రశాంతంగా ఉండు" అంటూ ఉన్న పోస్ట్‌ను పంచుకుంది. దానికి కనుబొమ్మ పైకెత్తిన ఎమోజీని జత చేసింది. మరో సందేశంలో "మీరు చేసే ప్రతి పనీ తిరిగి మీ దగ్గరకే వస్తుంది. మంచిగా ఉండండి.. మంచే చేయండి" అని ఉంది. "ఇకపై మీకు అన్నీ సవ్యంగా జరిగే అధ్యాయం మొదలైంది" అనే మరో సందేశాన్ని కూడా ఆమె పంచుకుంది. "రిస్క్ తీసుకునేవారే గెలుస్తారు" వంటి సందేశాలు కూడా ఉన్నాయి. "ఒకప్పుడు కోరుకున్న జీవితంతో ఇప్పుడు ఉక్కిరిబిక్కిరవడం ఎంత గొప్ప అదృష్టం" అంటూ మరో పోస్ట్‌ను త్రిష షేర్ చేసింది. అయితే ఈ పోస్టులన్నీ ఉదయనిధిని ఉద్దేశించేనా? అన్న దానిపై ఆమె స్పష్టత ఇవ్వలేదు. ఇటీవల కావేరీ జలాల అంశంపై తంజావూరులో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఉదయనిధి ప్రసంగించారు. ఈ సందర్భంగా త్రిష పేరుతో నినాదాలు రావడంతో ఆయన చేసిన వ్యాఖ్య వివాదాస్పదమైంది. దీనిపై రాజకీయంగా తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో త్రిష తాజా పోస్టులు చర్చనీయాంశంగా మారాయి.



# ఔషాపూర్‌లో భారీ షెడ్డు నిర్మాణం...!

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ ఉన్న శివారు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు, భారీ కమర్షియల్ నిర్మాణాల అనుమతుల వెనుక హెచ్ఎండీఏ ఉన్నతాధికారుల అవినీతి, అక్రమాలు, లోపాయికారీ ఒప్పందాలు శృతిమించిపోతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం ఔషాపూర్ గ్రామ పరిధిలో సాగుతున్న భారీ షెడ్డు ఉదంతమే పక్కా నిదర్శనంగా నిలుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. పారదర్శకత కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన టీజీఐపాస్ సింగిల్ విండో విధానాన్ని సైతం కొందరు అధికారులు తమ సొంత లాభాల కోసం అస్త్రంగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగా వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయికి వెళ్లి ప్లాన్లను, సరిహద్దులను పరిశీలించాల్సిన హెచ్ఎండీఏ సిబ్బంది ఉన్నతాధికారులు.. ఆ బాధ్యతలను పూర్తిగా గాలికొదిలేసి ఏసీ గదులకే పరిమితమయ్యారనే విమర్శలు నిజమేనని స్పష్టమవుతోంది. క్షేత్రస్థాయిలో భూమి వాస్తవికతను కనీసం క్రాస్‌చెక్ చేయకుండా, కేవలం కాగితాలపై ఉన్న వివరాలను చూసి ఆఫీస్ టేబుళ్లపైనే గుడ్డిగా 'టెక్నికల్ అప్రూవల్స్' కానిచ్చేశారనే దందాకు ఈ కేడీఆర్ కన్వెన్షన్ కు సంబంధించిన అధికారిక పత్రాలే (Proc. No. MIC0200012143816) సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. కోట్ల రూపాయల విలువైన కమర్షియల్ ప్రాజెక్టులకు ఇలా కళ్ళు మూసుకుని పర్మిషన్లు ఇవ్వడం వెనుక పెద్ద గూడుపుఠాణీ నడిచిందనే అనుమానాలు స్థానికంగా రేకెత్తుతున్నాయి.

**మహా, ఘట్‌కేసర్ /సిటీ బ్యూరో :**

మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం ఔషాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్లు 308/ఇఇ , 309/అఅ లలో కేడీఆర్ కన్వెన్షన్ పేరుతో కొనసాగుతున్న బారీ షెడ్డు నిర్మాణానికి సంబంధించిన అనుమతులపై పలు సందేహాలు, తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

హెచ్‌ఎండీఏ జారీ చేసిన టెక్నికల్ అప్రూవల్ ప్రొసీడింగ్స్ (Proc. No. MIC0200012143816) లోని పాయింట్ నంబర్ 3 ని పరిశీలిస్తే, పర్యావరణానికి ఎటువంటి హాని కలిగించని "20 రూముల లోపు ఉండే హోటల్" నిర్మాణానికి గ్రీన్ కేటగిరీ కింద అనుమతులు జారీ చేశారు. కానీ, సదరు బిల్డర్ సమర్పించిన సైట్ ప్లాన్ మ్యాప్, క్షేత్రస్థాయిలో నిర్మిస్తున్న భారీ షెడ్డును చూస్తే అది పక్కా "ఫంక్షన్ హాల్ / మ్యారేజ్ హాల్" అని ఎవరికైనా అర్థమవుతుంది. పర్యావరణ నిబంధనల నుంచి, కఠినమైన పొల్యూషన్ సర్టిఫికేట్ల నుంచి తప్పించుకోవడానికే పత్రాల్లో దీన్ని "హోటల్"గా చూపించి, క్షేత్రస్థాయిలో మాత్రం భారీ కన్వెన్షన్ హాల్‌గా మార్చేస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుండి వినిపిస్తున్నాయి.

వాస్తవానికి, సదరు పత్రాల ప్రకారం హెచ్‌ఎండీఏ కేవలం డెవలప్‌మెంట్ ఛార్జీలు, ఇతర రుసుములు చెల్లించాలని సూచిస్తూ సదరు బిల్డర్‌కు ఒక సాంకేతిక లేఖ మాత్రమే జారీ చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల నుండి తుది అనుమతులు రావాల్సి ఉండగా.. అదే సమయంలో క్షేత్రస్థాయిలో మాత్రం ఎటువంటి సెట్‌బ్యాక్‌లు లేకుండా భారీ షెడ్డు నిర్మాణం ఇప్పటికే పూర్తికావస్తుండటం పలు అనుమానాలకు తావిస్తుంది. అసలు ఈ ప్రాజెక్టుకు 'ఫైనల్ బిల్డింగ్ పర్మిషన్' ఎప్పుడు మంజూరైంది, ఏ షరతులపై మంజూరైంది అనే అంశాలపై క్షేత్రస్థాయిలో హెచ్‌ఎండీఏ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఫైనల్ బిల్డింగ్ పర్మిషన్ లేకుండానే పనులు..!**

అందుబాటులో ఉన్న హెచ్‌ఎండీఏ పత్రాల ప్రకారం డెవలప్‌మెంట్ ఛార్జీలు, ఇతర రుసుములు చెల్లించాలని సూచిస్తూ ఒక సాంకేతిక లేఖ జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ లేఖనే తుది నిర్మాణ అనుమతిగా పరిగణించవచ్చా? లేక అనంతరం స్థానిక సంస్థ నుంచి మరిన్ని అనుమతులు పొందాల్సి ఉందా? అనే అంశంపై స్పష్టత అవసరం.

నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన ఫైనల్ బిల్డింగ్ పర్మిషన్, వర్క్ పర్మిషన్ ఎప్పుడు మంజూరయ్యాయి? ఏ షరతులతో అనుమతులు ఇచ్చారు? అనే వివరాలు ప్రస్తుతం స్పష్టంగా తెలియడం లేదు. మరోవైపు క్షేత్రస్థాయిలో మాత్రం భారీ షెడ్డు నిర్మాణం పూర్తయ్యే దశకు చేరుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తుది అనుమతుల వివరాలు వెల్లడించకుండానే నిర్మాణ పనులు ఎలా కొనసాగుతున్నాయనే ప్రశ్నలను స్థానికులు లేవనెత్తుతున్నారు.

**మచ్చుకైనా లేని సెట్‌బ్యాక్‌లు.. వంటగది కోసం మరో అక్రమ షెడ్డు..**

హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి ఎన్‌హెచ్-163కు అత్యంత సమీపంలో ఈ భారీ షెడ్డు నిర్మాణం జరుగుతుండటంతో, జాతీయ రహదారి పరిధిలో నిర్మాణాలకు వర్తించే నిబంధనలు, రహదారి మార్జిన్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్ ను పూర్తిగా గాలికొదిలేశారు. కేడీఆర్ కన్వెన్షన్ నిర్మాణంలో భవనం చుట్టూ వదలాల్సిన సెట్ బ్యాక్‌లు నిబంధనల మేరకు అస్సలు లేవని, ఖాళీ స్థలాన్ని పూర్తిగా ఆక్రమించి కడుతున్నారని స్థానికుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇంతటితో ఆగకుండా, నిర్మిస్తున్న ప్రధాన భారీ షెడ్డుకు ఆనుకుని వంటగది అవసరాల కోసం ఎలాంటి అనుమతులు లేకుండా, కనీసం ప్లాన్ లో కూడా చూపించకుండా మరో అదనపు షెడ్డును కూడా యథేచ్ఛగా నిర్మిస్తున్నారు. దీనిపై హెచ్‌ఎండీఏ, సంబంధిత స్థానిక సంస్థ అధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో కొలతలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని అక్రమ షెడ్డును తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

**'టేబుల్ అప్రూవల్స్'పై అనుమానాలు ..?**

అనుమతుల దశలో ఒక విధమైన పత్రాలు.. క్షేత్రస్థాయిలో మరో విధమైన నిర్మాణం కనిపిస్తే, సంబంధిత శాఖల మధ్య సమన్వయం, పర్యవేక్షణపై సహజంగానే ప్రశ్నలు తలెత్తుతాయి. ఈ నేపథ్యంలో కేడీఆర్ కన్వెన్షన్ అనుమతుల ఫైల్‌ను ఉన్నతాధికారులు పూర్తిగా పరిశీలించి, దరఖాస్తు నుంచి ప్రస్తుత నిర్మాణం వరకు జరిగిన ప్రతి దశను బహిర్గతం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అయితే హెచ్‌ఎండీఏ పత్రాల్లో భవిష్యత్తులో తలెత్తే భూవివాదాలు, న్యాయపరమైన వివాదాలకు సంస్థ బాధ్యత వహించదనే షరతులు ఉన్నాయన్న అంశాన్ని కూడా అధికారులు స్పష్టంగా వివరించాల్సిన అవసరం ఉంది. షరతులు విధించడం ఒకవైపు.. క్షేత్రస్థాయిలో వాటి అమలును పర్యవేక్షించడం మరోవైపు అని స్థానికులు పేర్కొంటున్నారు.

**ఓసీతో మాకు పనేంటి..?"**

నిర్మాణ నిబంధనలపై 'మహా' ప్రతినిధి హెచ్‌ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ రమేష్ చరణ్‌ను వివరణ కోరగా.. నిర్మాణం పూర్తయిన అనంతరం ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు పరిశీలిస్తామని తెలిపారు.అయితే నిర్మాణ దశలోనే అనుమతులు, ఆమోదిత ప్రణాళిక, సెట్ బ్యాక్‌లు తదితర నిబంధనలు అమలవుతున్నాయా లేదా పరిశీలించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూసే విధానం ఉంటే, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగితే దాన్ని అడ్డుకునే వ్యవస్థ ఏది ? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.నిర్మాణం పూర్తయిన తర్వాత ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ దశలోనే పరిశీలన చేయడం కంటే, ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆమోదిత ప్రణాళికకు అనుగుణంగా ఉందా లేదా తేల్చాలని వారు కోరుతున్నారు.



**తక్షణమే ఉన్నతస్థాయి విచారణ జరపాలి:**

ఔషాపూర్ కేడీఆర్ కన్వెన్షన్‌కు సంబంధించిన అనుమతుల ఫైల్, ఆమోదిత నిర్మాణ ప్రణాళిక, ఫైనల్ బిల్డింగ్ పర్మిషన్, ఫైర్ ఎన్‌ఓసీ, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, రహదారి మార్జిన్, హెచ్‌ఎండీఏ విధించిన షరతుల అమలు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు.కన్వెన్షన్ సెంటర్ పేరుతో దరఖాస్తు చేసి హోటల్ కేటగిరీ ప్రస్తావన ఎందుకు వచ్చింది? తుది అనుమతులు లేకుండానే నిర్మాణం జరిగిందా? ఆమోదిత ప్రణాళికకు అనుగుణంగానే నిర్మాణం జరుగుతోందా? సెట్ బ్యాక్‌లు, పార్కింగ్ నిబంధనలు పాటిస్తున్నారా? అనే ప్రశ్నలకు హెచ్‌ఎండీఏ, స్థానిక సంస్థల అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**'హోటల్' వర్సెస్ 'కన్వెన్షన్ హాల్'పై స్పష్టత ఏది..?**

హెచ్‌ఎండీఏ పత్రాల్లో ఒకవైపు కన్వెన్షన్ సెంటర్, మరోవైపు 20 గదుల వరకు హోటల్ కేటగిరీ ప్రస్తావన ఉండటంతో ప్రాజెక్టు వాస్తవ స్వరూపంపై స్పష్టత అవసరమవుతోంది.అసలు దరఖాస్తు ఏ ఉద్దేశంతో చేసారు? ఏ కేటగిరీ కింద అనుమతులు కోరారు? తుది అనుమతులు ఏ కేటగిరీకి మంజూరయ్యాయి? నిర్మాణం కూడా అదే అనుమతులకు అనుగుణంగా ఉందా? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

**హెచ్‌ఎండీఏ షరతులు అమలయ్యాయా..?**

అందుబాటులో ఉన్న పత్రాల్లో 43.26 చదరపు మీటర్ల స్థలం 18 మీటర్ల రహదారి కోసం బదిలీ చేయడం, అభివృద్ధి రుసుములు, ఇతర ఫీజులు చెల్లించడం తదితర షరతులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ షరతులను పూర్తిగా అమలు చేశారా? సంబంధిత రుసుములు చెల్లించారా? రహదారి కోసం కేటాయించిన స్థలం వాస్తవంగా బదిలీ చేశారా? అనే అంశాలపై కూడా అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.




## లలితా పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు ప్రతిష్ఠాత్మక ఎఎన్ఎన్ మహా అవార్డు

- విశేషసేవలకు అవార్డు అందుకున్న ఉమాశంకర్

**విజయవాడ, మహా :** వైద్యరంగంలో విశిష్ట సేవలు, అత్యున్నత వైద్య ప్రమాణాలు మరియు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ లలితా పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, గుంటూరును ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ ప్రతిష్ఠాత్మకమైన ఎఎన్ఎన్ మహా అవార్డ్స్-2026కు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా లలితా పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డా. ఎస్. ఉమా శంకర్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడ తాజ్ వివంటాలో వైభవంగా జరిగిన హెల్త్ కేర్ అండ్ బిజినెస్ అవార్డ్స్ ఆంధ్రప్రదేశ్ ఎడిషన్ అవార్డుల కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రభుత్వ కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం చేతులమీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, సీఈవో కంది రామచంద్రారెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖులు, ఆహుతుల హర్షధ్వనాల మధ్య ఈ అవార్డును విశిష్ట వైద్య అర్హతలు కలిగిన డా. ఉమా శంకర్ అందుకున్నారు. గుంటూరులో వైద్యరంగంలో ఆయన విశేష సేవలు అందిస్తున్నారు. ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ మహా అవార్డ్స్-2026 - ఆంధ్రప్రదేశ్ ఎడిషన్ పేరిట నిర్వహించిన ఈ అవార్డ్స్‌లో వైద్య, వ్యాపార, సామాజిక రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న ప్రముఖులను, సంస్థలను సత్కరిస్తూ వారి సేవలను గౌరవిస్తోంది. వైద్యరంగంలో నైపుణ్యం, నాణ్యమైన వైద్యం, సేవాభావంకు గుర్తింపుగా లలితా పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు ఈ అవార్డు దక్కడం పట్ల ఆసుపత్రి వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ అందిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం వైద్యరంగంలో లలితా పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సేవలకు లభించిన గౌరవంగా నిలిచింది.




## కన్నమాల ఇవాన్ రాయల్ కు ఎఎన్ఎన్ మహా పురస్కారం

- తాజ్ వివంటాలో వేడుక

**విజయవాడ, మహా :** ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ విజయవాడ వేదికగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఎఎన్ఎన్ మహా అవార్డ్స్ లో ఎనిమిదేళ్ళ కన్నమాల ఇవాన్ రాయెల్ ప్రతిభకు సత్కారం లభించింది. ఇటీవల ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపును అధికారికంగా అందుకుని ఇవాన్ వావ్ అనిపించాడు. కరాటేలో అద్వితీయ ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నుంచి అధికారిక గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్ అందుకోవడంతో ఆయన పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదైంది. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించిన ఇవాన్ రాయెల్ ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. . తెలుగు బాలుడు ప్రపంచ వేదికపై తన ముద్ర వేయడం ప్రతి తెలుగు కుటుంబానికి గర్వకారణమని ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ విజయవాడ తాజ్ వివంటా వేదికగా నిర్వహించిన వేడుకలో వండర్ కిడ్‌ను సత్కరించారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రభుత్వ కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం చేతులమీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, సీఈవో కంది రామచంద్రారెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖులు, ఆహుతుల హర్షధ్వనాల మధ్య ఈ అవార్డును తండ్రి కన్నమాల రాకేష్ వెంటరాగా ఇవాన్ రాయల్ అందుకున్నారు.




## ఉత్తమ శిశువైద్యులుగా విశాల్ షట్కార్ ఎఎన్ఎన్ మహా పురస్కారం

**విజయవాడ, మహా :** ప్రముఖ వైద్యులు, పిడియాట్రిక్స్ స్పెషలిస్ట్ విశాల్ షట్కర్ కు ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ ఆ విభాగంలో ఉత్తమ డాక్టర్ పురస్కారాన్ని అందించింది. విజయవాడ తాజ్ వివంటాలో అంగరంగవైభవంగా జరిగిన ఎఎన్ఎన్ హెల్త్ కేర్ అండ్ బిజినెస్ అవార్డ్స్ కార్యక్రమంలో ఈ ప్రధానం జరిగింది. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రభుత్వ కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం చేతులమీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, సీఈవో కంది రామచంద్రారెడ్డి, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖులు, ఆహుతుల హర్షధ్వనాల మధ్య ఈ అవార్డును విశిష్ట వైద్య అర్హతలు కలిగి విశేష సేవలందించిన విశాల్ అందుకున్నారు.




## బెస్ట్ ఫైనాన్షియల్ ప్లానర్ గా నరేష్ ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ మహా పురస్కారం

**విజయవాడ, మహా:** బెస్ట్ ఫైనాన్షియల్ ప్లానర్‌గా నరేష్ మాలెపాటి ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ ద్వారా మహా పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రాణాలను కాపాడే దైవం డాక్టర్లు, బిజినెస్ లీడర్స్... సమాజానికి ఉపాధి ఇచ్చే సృష్టికర్తలు. ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపే శక్తి, ఈ రెండు రంగాలు కలిసి ఉన్నప్పుడే.. ఒక దేశం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుంది. ఏఎన్ఎన్ ఒక న్యూస్ నెట్‌వర్క్ మాత్రమే కాదు... ఒక బాధ్యత... ఒక వేదిక. అందుకే తెరవెనుక ఉన్న నిజమైన హీరోలను సత్కరించాలని నిర్ణయించింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఎఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాస రావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.




## డాక్టర్ విజయ్ రాజేష్ కు బెస్ట్ డాక్టర్ అవార్డ్

- ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ మహా పురస్కారం

విజయవాడ, మహా : ఎఎన్ఎన్ ప్రతిష్ఠాత్మక హెల్త్ కేర్ అండ్ బిజినెస్ అవార్డ్స్ లలో ప్రముఖ డాక్టర్ విజయ్ రాజేష్ కు బెస్ట్ డాక్టర్ అవార్డ్ లభించింది. సమిష్ట హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నడిపిస్తూ వైద్యరంగంలో విశేష సేవలందిస్తూ ప్రత్యేక ఒరవడిని పాదుకొల్పిన డాక్టర్ విజయ్ రాజేష్ కు ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ మహా పురస్కారం దక్కింది. ప్రాణాలను కాపాడే దైవం డాక్టర్లు, బిజినెస్ లీడర్స్... సమాజానికి ఉపాధి ఇచ్చే సృష్టికర్తలు. ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపే శక్తి, ఈ రెండు రంగాలు కలిసి ఉన్నప్పుడే.. ఒక దేశం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుంది. ఏఎన్ఎన్ ఒక న్యూస్ నెట్‌వర్క్ మాత్రమే కాదు... ఒక బాధ్యత... ఒక వేదిక. అందుకే తెరవెనుక ఉన్న నిజమైన హీరోలను సత్కరించాలని నిర్ణయించింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఎఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాసరావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.




## వాసుదేవ కుందాకు ఎఎన్ఎన్ మహా పురస్కారం

- వైద్యరంగంలో విశేషసేవలు

విజయవాడ, మహా : మూడు దశాబ్దాలుగా వైద్య సేవారంగంలో రోగులకు అండదండగా నిలుస్తూ, సేవలందిస్తున్న ప్రభు మెడికల్స్ అధినేత వాసుదేవ కుందా కు ప్రతిష్ఠాత్మక ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ మహా పురస్కారం దక్కింది. మూడు దశాబ్దాలలో పదివేలమందికి పైగా కష్టమర్లకు వైద్యసేవలు అందించి ఈ రంగంలో అంకితభావం చాటారు. 1963 నుండి ఒకేరంగంలో ఉంటూ రోగుల నమ్మకాన్ని, విశ్వసనీయతను సంపాదించారు. ప్రాణాలను కాపాడే దైవం డాక్టర్లు, బిజినెస్ లీడర్స్... సమాజానికి ఉపాధి ఇచ్చే సృష్టికర్తలు. ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపే శక్తి, ఈ రెండు రంగాలు కలిసి ఉన్నప్పుడే.. ఒక దేశం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుంది. ఏఎన్ఎన్ ఒక న్యూస్ నెట్‌వర్క్ మాత్రమే కాదు... ఒక బాధ్యత... ఒక వేదిక. అందుకే తెరవెనుక ఉన్న నిజమైన హీరోలను సత్కరించాలని నిర్ణయించింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఎఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాసరావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.




## ఉత్తమ డెంటల్ డాక్టర్ గా హనుమంతరావు

- వైద్యరంగంలో విశేషసేవలకు ఎఎన్ఎన్ పురస్కారం

**విజయవాడ, మహా :** డెంటల్ విభాగంలో గత పద్దెనిమిది సంవత్సరాలుగా విశేషసేవలందిస్తున్న యాపిల్ డెంటల్ కేర్ అధినేత, మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీ డాక్టర్ తోట హనుమంతరావుకు ప్రతిష్ఠాత్మక ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ ఉత్తమ డాక్టర్ అవార్డు దక్కింది. ప్రాణాలను కాపాడే దైవం డాక్టర్లు, బిజినెస్ లీడర్స్... సమాజానికి ఉపాధి ఇచ్చే సృష్టికర్తలు. ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపే శక్తి, ఈ రెండు రంగాలు కలిసి ఉన్నప్పుడే.. ఒక దేశం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుంది. ఏఎన్ఎన్ ఒక న్యూస్ నెట్‌వర్క్ మాత్రమే కాదు... ఒక బాధ్యత... ఒక వేదిక. అందుకే తెరవెనుక ఉన్న నిజమైన హీరోలను సత్కరించాలని నిర్ణయించింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఎఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. ఈ వేదికలో హనుమంతరావుకు ఉత్తమ డాక్టర్ పురస్కారం దక్కింది. డెంటల్ విభాగంలో ఆయన అందిస్తున్న అసమాన సేవలను గౌరవించింది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాసరావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.




## ఉత్తమ డాక్టర్ గా సునిల్ కుమార్

- వైద్యరంగంలో విశేషసేవలకు ఎఎన్ఎన్ పురస్కారం
- పిడియాట్రిషన్, డయాబెటాలజిస్ట్ గా సేవలు

**విజయవాడ, మహా** పిడియాట్రిషన్, డయాబెటాలజిస్ట్ గా విశేష సేవలందిస్తున్న డాక్టర్ సునిల్ కుమార్ యలదండికి ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కింది. ఏఎన్ఎన్ ఒక న్యూస్ నెట్‌వర్క్ మాత్రమే కాదు... ఒక బాధ్యత... ఒక వేదిక. అందుకే తెరవెనుక ఉన్న నిజమైన హీరోలను సత్కరించాలని నిర్ణయించింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఎఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. ఈ వేదికలో ఉత్తమ సేవలందించిన డాక్టర్ సునిల్ కుమార్ ప్రతిష్ఠాత్మక అవార్డును ఆహుతుల హర్షధ్వనాల మధ్య అందుకున్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాసరావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.




## ప్రసన్నకుమార్, శిల్పలకు ఎఎన్ఎన్ మహా పురస్కారం

- వైద్యసేవారంగంలో ఉత్తమ సేవలు
- బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డ్

విజయవాడ, మహా : లారా ఆటిజం అండ్ చైల్డ్ డెవలప్ మెంట్ సెంటర్ సీఈవో, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శిల్ప సామాజికసేవలో భాగంగా అందిస్తున్న సేవలకు గాను ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డ్ కు ఎంపికచేసింది. కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ ఛైర్మన్ గా, బ్రైట్ లైఫ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ ప్రసన్నకుమార్ కు ఎఎన్ఎన్ మీడియా గ్రూప్ ప్రతిష్ఠాత్మక సోషల్ సర్వీస్ అవార్డు దక్కింది. సేవచేస్తూ గుర్తింపు కోరుకోని వారికి ఏఎన్ఎన్ అవార్డ్స్‌తో పట్టాభిషేకం చేసింది. ఎఎన్ఎన్ మహా అవార్డ్స్ 2026 ఆంధ్రప్రదేశ్ వేడుకకు విజయవాడలోని తాజ్ వివంటా హోటల్ వేదికగా నిలిచింది. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రొటోకాల్ ఛైర్మన్ పాతూరి నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమ్మన్యూస్ నెట్‌వర్క్ ఛైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎన్ మీడియా గ్రూప్ సీఈవో, మహా పత్రిక ఎండి కంది రామచంద్రారెడ్డి, న్యూస్ ఎడిటర్ గడ్డం క్రిష్ణమూర్తి, ఏపీ ఇన్ ఛార్జి కిషోర్ రెడ్డి, బ్యూరో చీఫ్ రాఘవ, మహా పత్రిక నెట్ వర్క్ ఇన్ ఛార్జి కొత్తా శ్రీనివాసరావు, అసోసియేట్ ఎడిటర్ గడల నరసింహారావు తదితరులు వేడుకలో పాల్గొన్నారు. అవార్డుల వేడుక కన్నులపండుగగా జరగ్గా, స్ఫూర్తిదాయక విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.

# సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదం .. ఏడుగురి మృతి

**సంగారెడ్డి జిల్లా, మహా :** సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఏడుగురు మృతిచెందారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామం సమీపంలో యూటర్న్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. కూలీలను తీసుకెళ్తున్న ఆటోను ట్యాంకర్ ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు దుర్మరణం చెందారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయని సమాచారం. కర్ణాటక రాష్ట్రం హుమనాబాద్ నుంచి జహీరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రతిరోజు కూలి పని కోసం జహీరాబాద్ చుట్టు పక్కల ప్రాంతాలకు కూలీలు వస్తూ ఉంటారు. ఆటోలో మొత్తం 14 మంది ఉన్నట్లు సమాచారం. ఆయిల్ ట్యాంకర్ హైదరాబాద్ వైపు నుంచి కర్ణాటకకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులు కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలోని రాజగిరికి చెందినవారిగా గుర్తించారు. సమాచారం అందగానే పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.



## ఎల్లలు దాటిన తెలంగాణ విద్యార్థుల ప్రతిభ..

- అంతర్జాతీయ స్థాయిలో పోటీకి సిద్ధమైన గోపిక సంగీత
- మలేషియాలో జరిగే సౌత్ ఈస్ట్ లాక్రోస్ చాంపియన్షిప్-2026' పోటీలకు ఎంపిక
- బీసీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వెల్లడి

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 11 మహా:** చర్ల పటేల్ గూడలోని తెలంగాణ బిసి గురుకుల పాఠశాల విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటడానికి సిద్ధమయ్యారు. ఈనెల 28 నుంచి 30 వరకు మలేషియాలోని కౌలాలంపూర్లో జరగనున్న అంతర్జాతీయ స్థాయి సౌత్ ఈస్ట్ లాక్రోస్ చాంపియన్షిప్ 2026' పోటీలకు, ఇబ్రహీంపట్నం, చర్ల పటేల్ గూడలోని తెలంగాణ బిసి గురుకుల పాఠశాల విద్యార్థినులు పి.గోపిక, సంగీత ఎంపికయ్యారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం మండలం చెర్ల పటేల్ గూడలోని బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన గోపిక, సంగీతలను.. అలాగే వారి వెనుక ఉండి ప్రోత్సహించిన శిక్షకులు, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్లు, ప్రిన్సిపాల్ ను, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు ప్రత్యేకంగా అభినందించారని, తమ పాఠశాల నుంచి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొంటున్న సందర్భంగా తమకు ఎంతో గర్వంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు.



## ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ చేపట్టండి

**వరంగల్ సీపీ ఎన్ శ్వేత తో కలిసి జిల్లా కలెక్టర్ విస్తరణ ప్రాంతం పరిశీలన**

**హనుమకొండ, మహా ;** ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.మంగళవారం హన్మకొండ రాంనగర్ ప్రాంతం లో (పోలీస్ హెడ్ క్వార్టర్స్ వెనుక వైపు) నగర పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత తో కలిసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి విస్తరిత ప్రాంతాన్ని పరిశీలించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాం నగర్ ప్రాంతం లో 15 ఫీట్ల రోడ్డు ఉండడం వల్ల వాహన దారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నట్టు ఫిర్యాదులు అందడం తో పాటు ప్రజాప్రతినిధులు కూడా సమస్య తీవ్రతను తెలియజేసిన నేపథ్యం లో క్షేత్ర స్థాయి లో పరిశీలించడం జరిగిందని ప్రస్తుతం ఉన్న రోడ్డు ను 60 ఫీట్ల వరకు విస్తరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటన లో కలెక్టర్ వెంట బల్దియా కమిషనర్ టి.వెంకన్న ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ మాజీ కార్పొరేటర్ చాడ స్వాతి పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.



## సూర్యగిరి ఎల్లమ్మ ఆలయానికి సందర్శించిన డిసిపి రాజేష్

- వచ్చేనెల జరగనున్న బోనాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష
- సమీక్షలో పాల్గొన్న పలు శాఖల అధికారులు
- సమన్వయంతో బోనాల ఏర్పాట్లు నిర్వహించాలి
- దిశా నిర్దేశం చేసిన శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 11 మహా:** రావిరాల గ్రామంలో సూర్యగిరి ఎల్లమ్మ బోనాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన శంషాబాద్ డిసిపి రాజేష్, భద్రత ఏర్పాట్ల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, జిహెచ్ఎంసి శంషాబాద్ సర్కిల్ రావిరాల గ్రామంలోని సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో వచ్చేనెల ఒకటో తారీకున జరగనున్న బోనాల సందర్భంగా శంషాబాద్ డిసిపి రాజేష్, ఆదిభట్ల ఏసిపి ప్రదీప్ రెడ్డి, సిఐ రమేష్ పలు శాఖల అధికారులతో కలిసి ఆలయ ప్రాంగణాన్ని పరిసర ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రావిరాల గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఇతర జిల్లాల నుంచి వచ్చే భక్తులకు శాంతిభద్రతల విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదిభట్ల పోలీసులకు ఆయన సూచించారు. అనంతరం పలు ప్రభుత్వ శాఖల అధికారులతో ఆలయ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో, భద్రత రవాణా విద్యుత్ ఇతర సౌకర్యాలు మౌలిక వసతులపై దిశా నిర్దేశం చేశారు. అన్ని శాఖల అధికారులు సంయుక్తంగా సమన్వయంతో, సూర్యగిరి ఎల్లమ్మ బోనాల సందర్భంగా వచ్చే భక్తులకు, బోనాలు సమర్పించే వారికి అసౌకర్యాలు కలుగకుండా, ఏర్పాట్లపై పూర్తి శ్రద్ధ వహించాలని, వారికి భద్రత పట్ల నిర్లక్ష్యం వహించరాదని డిసిపి రాజేష్ అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ, పలు శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో తల్లీబిడ్డల సురక్షిత ప్రయాణానికి కొత్త శకం

**300 ఆధునిక తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ వాహనాల ప్రారంభం**



**పల్నాడు ,మహా :** ఆంధ్రప్రదేశ్లో ప్రసవానంతర తల్లి, శిశువుల సురక్షిత రవాణాకు కొత్త అధ్యాయం ప్రారంభమైంది. నరసరావుపేటలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు , జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల తో కలసి 300 తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ ఆధునిక వాహనాలను ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదు ఆదేశాల మేరకు రూపొందించిన ఈ వాహనాలు దేశంలోనే తొలిసారి అత్యాధునిక భద్రతా సౌకర్యాలతో కూడినవి.మొత్తం 500 వాహనాలను ప్రభుత్వం సమకూర్చుతోంది. తొలి దశలో 300 వాహనాలను ప్రారంభించి, మిగిలిన 200 వాహనాలను రెండు నెలల్లోపు అందుబాటులోకి తీసుకురానున్నారు. జిల్లాల్లో నమోదవుతున్న ప్రసవాల సంఖ్య ఆధారంగా వాహనాలను శాస్త్రీయంగా కేటాయించారు. పల్నాడు జిల్లాకు ప్రతి వాహనాలు కేటాయించినట్లు తెలిపారు. ఈ కొత్త వాహనాలు ఎయిర్ కండిషన్డ్ ఎస్యూవీ/ ఎంయూవీ తరహాలో ఉన్నాయి. ప్రయాణికుల భద్రతకు ఆరు ఎయిర్బ్యాగులు, వెనుక సీట్ బెల్టులు, చైల్డ్ లాక్ స్లైడింగ్ డోర్లు, ఏబీఎస్, ఈబీడీ, ఈఎస్పీ, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, 80 కిమీ/గంట వేగం దాటితే స్పీడ్ అలర్ట్ వ్యవస్థ వంటి సౌకర్యాలు కల్పించారు. గర్భిణులు, బాలింతలు సులభంగా ఎక్కడానికి ప్రత్యేక ఫుట్ రెస్టులు, హ్యాండ్రెయిల్స్ ఏర్పాటు చేశారు. వాహనంలోనే ఎస్ఓఎస్ బటన్ ఉంది. ఏదైనా సమస్య వస్తే నొక్కగానే సమాచారం నేరుగా 102 కాల్ సెంటర్కు చేరుతుంది. లైవ్ జీపీఎస్ ట్రాకింగ్ (ఏఐఎస్140 ప్రమాణాలు, జీపీఎస్, నావిక్ డ్యూయల్ సాటిలైట్), డ్యూయల్ సిమ్ 4జీ కనెక్టివిటీ, ఆఫ్లైన్ డేటా స్టోరేజ్, బ్యాకప్ బ్యాటరీ, మొబైల్ ఛార్జింగ్ పోర్టులు, ఫస్ట్ ఎయిడ్ కిట్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. నవజాత శిశువులకు అనుకూలమైన ఉష్ణోగ్రత నియంత్రణ ఏసీ వసతి కూడా కల్పించారు. ప్రయాణ సమయంలో వాహనంలోని ఆడియో సిస్టమ్ ద్వారా తల్లిపాలు, నవజాత సంరక్షణ, పోషణ, టీకాలు, ప్రసవానంతర జాగ్రత్తలపై ప్రభుత్వ సూచనలు నిరంతరం వినిపిస్తాయి అని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన తల్లి, శిశువుకు మాత్రమే ఈ డ్రాప్బ్యాక్ సేవ ఉచితం. తల్లి, బిడ్డతో పాటు ఇద్దరు అటెండెంట్లు ప్రయాణించవచ్చు. హైరిస్క్ గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో రక్తమార్పిడి అవసరమైనవారికి ప్రత్యేక పికప్, డ్రాప్బ్యాక్ సేవలు అందుతాయి. రాష్ట్రంలో ఏ ఫోన్ నుంచైనా టోల్ ఫ్రీ 102కు కాల్ చేస్తే హై రిస్క్ గర్భిణీలకు మెరుగైన వైద్య రవాణా సౌకర్యం కల్పించబడుతుందన్నారు. 2026 27కి రూ.37.40 కోట్ల బడ్జెట్ కేటాయించారు. మాతా, శిశు మరణాలు తగ్గించడం, ప్రసవానంతర సంరక్షణను మెరుగుపరచడం, హైరిస్క్ గర్భిణులకు సకాలంలో రవాణా అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. 108 సేవల్లో మొత్తం 733 వాహనాలు. 170 అడ్వాన్స్డ్ సిస్టమ్ వాహనాలు ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీకి గత ప్రభుత్వం రూ.2,500 కోట్ల బకాయిలు పెట్టిందన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. ఎన్టీఆర్ వైద్యసేవల పథకానికి రెండేళ్లలో రూ.7 వేల కోట్లు.. 29 లక్షల మంది లబ్ధి పొందారు అన్నారు. తల్లి-బిడ్డ ఎక్స్ప్రెస్ వాహనాలకు మహిళా డ్రైవర్ల నియామకం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 90 శాతం హామీలు పూర్తి చేశామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ లింగంగుంట్ల ఏరియా ఆసుపత్రిను జిల్లా ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయాలని, 200 పడకల ఆసుపత్రిలో రోజుకు 700-1000 వరకు ఓపీ. వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సి ఉందన్నారు. పల్నాడు జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు లింగంగుంట్ల ఆసుపత్రిలో ఎంసీహెచ్ బ్లాక్ ఏర్పాటు చేయాలి. రెండు ఎకరాల స్థలంలో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ను ఎమ్మెల్యే అరవిందబాబు కోరారు. లింగంగుంట్ల జిల్లా ఆసుపత్రికి ఆపరేషన్ థియేటర్, సీటీ స్కాన్, రేడియాలజిస్ట్ వంటి అదనపు సౌకర్యాలు కల్పించాలి.. వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి కి ఎమ్మెల్యే విజ్ఞప్తిచేశారు. పల్నాడు జిల్లా కేంద్ర ప్రాంతంలో ఎంసీహెచ్ బ్లాక్ ఏర్పాటు చేస్తే జిల్లా ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరం.. రెండేళ్లుగాఎంసీహెచ్ బ్లాక్ కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతున్నానన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు. లింగంగుంట్ల జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్న వైద్యులు, ఎఎన్ఎం లు, అంగన్వాడీ, ఆశా, నర్సింగ్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం కావడంపై ఎమ్మెల్యే అరవిందబాబు ఆసుపత్రి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్య కమిషనర్ చక్రధర బాబు మాట్లాడుతూ హెల్త్ డిపార్ట్మెంట్ తరపున పల్నాడులో మాతృ మరణాలు లేకుండా 100% కృషి చేస్తామని ,ప్రెగ్నెంట్ లేడీస్ కి హైరిస్కు లేడీస్ కి సేఫ్ డెలివరీకి జాగ్రత్తగా మ్యాప్ చేసి ప్లాన్ చేస్తామని, టీనేజ్ ప్రెగ్నెన్సీ రాకుండా చూస్తామని ఒకవేళ ఎక్కడైనా యాక్సిడెంట్ గా వస్తే వాటిని 100% సెక్యూరిటీ డెలివరీ చేస్తాం అని తెలిపారు. ముఖ్యంగా ప్రెగ్నెన్సీ రిజిస్ట్రేషన్ అండ్ పేషెంట్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేస్తామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ సతీష్ బాబు మాట్లాడుతూ ప్రారంభ కార్యక్రమం ఎక్కడైనా దొరకడం నిజంగా గొప్ప విషయం అని దానికి జాతీయ స్థాయిలో అత్యంత కీలక వ్యక్తిగా ఉన్నటువంటి మన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కుమార్ యాదవ్ , ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తి మేరకు అంగీకరించడం , ఎన్నో కార్యక్రమాలు ఉన్నప్పటికీ ఇక్కడికి రావడం శుభ పరిణామం అని అన్నారు.,నాకు వృత్తిపరంగా 21 ఏళ్ల అనుభవం ఉందని, ఈ సంవత్సరం ఆసుపత్రి ఓపి 28% పెరగడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షుడు ఏలూరి శశి కుమార్, నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగ తరపు సుబ్బ రాయ గుప్తా , జనసేన నాయకులు గాది వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డాక్టర్ రత్న మన్మోహన్ , డి ఐ ఓ హనుమ నాయక్ ఏవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగదు: ఎమ్మెల్యే రంగారెడ్డి

- ఫార్మాను తరిమేసి భవిష్యత్తుకు బాటలు వేసేలా ఫ్యూచర్ సిటీ..
- 387మంది రైతులకు ప్లాట్ల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల పంపిణీ
- ఫార్మా భూపరిహారం దోచిన బీఆర్ఎస్ లెక్కలన్నీ తీస్తాం...
- భూమి కోల్పోయిన అసలైన రైతులందరినీ గుర్తించి న్యాయం చేస్తాం..
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి...



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 11 మహా:** ఫార్మాసిటీ కోసం భూములు సేకరించి, పరిహారం రూపంలో కోట్లకుకోట్లు దండుకున్న బీఆర్ఎస్ బ్రోకర్లు, జోకర్ల లెక్కలన్నీ బయటికి తీస్తామని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మరోసారి హెచ్చరించారు. భూమి కోల్పోయిన అసలైన ప్రతీరైతును గుర్తించి, న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. ఫార్మాసిటీ కోసం భూములిచ్చిన యాచారం మండలం నక్కర్తమేడిపల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ద గ్రామాలకు చెందిన రైతులకు టీజీఐఐసీ మీర్ ఖాన్ పేట్ గ్రామంలో ప్రభుత్వం 121 గజాల చొప్పున ప్లాట్లను చూపించింది. వీటికి సంబంధించి 4 గ్రామాలకు చెందిన ఐదెకరాల్లోపు పట్టా భూములిచ్చిన రైతులు 389మందికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల అందజేత కార్యక్రమం మంగళవారం ఇబ్రహీంపట్నంలో జరిగింది. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి గారి చేతుల మీదుగా వీరికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను అందజేశారు. ప్రాణాలు తీసే ఫార్మాసిటీని ఏర్పాటు చేసే ప్రయత్నమే కాకుండా, బీఆర్ఎస్ దళారులు నకిలీ పత్రాలతో కోట్ల రూపాయల పరిహారం కాజేశారని... వాటిపై లోతైన విచారణ జరిపిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల దౌర్జన్యానికి అసలైన రైతులు ఆగమయ్యారన్నారు. ఫార్మాను తరిమేసి, భవిష్యత్తుకు బంగారుబాటలు వేసే ఫ్యూచర్ సిటీ తెచ్చామన్న మల్ రెడ్డి రంగారెడ్డి... భూములిచ్చిన ప్రతీ రైతుకు దారి చూపించే బాధ్యత తమ ప్రభుత్వానిదని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో భూసేకరణ చేసినప్పుడు భూమి విలువలో సగం మాత్రమే పరిహారం ఇవ్వటమే కాకుండా, పరిహారం దోచుకుని అన్నదాతలను వేధింపులకు గురిచేశారని మల్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాప్రభుత్వం వచ్చాక రెట్టింపు విలువ చేసేలా ప్లాట్లు ఇస్తూ, రైతులకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. తొలిదశలో పట్టారైతులందరికీ ప్లాట్ల డాక్యుమెంట్లు ఇస్తున్నామన్న ఎమ్మెల్యే... మిగతా వారిలో నకిలీలను ఏరివేసి, అసలైన ప్రతీ రైతుకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా 2వేల మందికి పైగా పాట్ల డాక్యుమెంట్లు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. అసైన్డ్ భూముల విషయంలో తాతముత్తాల నుంచి పహాణీల్లో ఉన్న వారిని గుర్తించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతిగా పేర్కొన్న ఎమ్మెల్యే... ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగనీయబోమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసరెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పాండురంగ రెడ్డి, రైతులు లబ్ధిదారులు, పలువురు నాయకులు కార్యకర్తలు, పలు గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 36 నిమిషాల్లో 7 బిల్లులు

ఢిల్లీ,మహా : పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగుతున్నప్పటికీ.. ప్రభుత్వం తన శాసన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఈ సమావేశాల్లో ఇప్పటివరకు 19 బిల్లులు ఆమోదం పొందాయి. వాటిలో ఏడు బిల్లులను కేవలం 36 నిమిషాల్లోనే ఆమోదించడం విశేషం. మరోవైపు ఈ సమావేశాల్లో ఇప్పటివరకు ఒక్కసారి కూడా ప్రశ్నోత్తరాల సమయం సజావుగా జరగలేదు. పార్లమెంట్ వర్షాకాల సమవేశాల్లో బిల్లుల ఆమోద ప్రక్రియ వేగంగా సాగింది. ఒక దశలో కేవలం 36 నిమిషాల్లోనే ఏడు బిల్లులు ఆమోదం పొందాయి. అంటే సగటున ఐదు నిమిషాలకు ఒక బిల్లు చొప్పున ఆమోదించినట్లయింది. కొన్ని బిల్లులకు ఎంపీలు సవరణలు ప్రతిపాదించడంతో వాటికి కొంత ఎక్కువ సమయం పట్టింది.

## కోకాపేటలో ట్రంప్ టవర్స్

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్లో మరో అతిపెద్ద రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ ప్రారంభం కాబోతోంది. కోకాపేటలోని గోల్డెన్ మైల్ రోడ్డులో ట్రంప్ టవర్స్ ఏర్పాటు కానున్నాయి. ట్రంప్ ఆర్గనైజేషన్, ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ సంస్థలు సంయుక్తంగా వీటి నిర్మాణ బాధ్యతలు చేపట్టనున్నాయి. మొత్తం 65 అంతస్తులతో రెండు టవర్ల నిర్మాణం జరగనుంది. అతి ఖరీదైన 450 ఫ్లాట్లు ఉండనున్నాయి. ట్రంప్ టవర్స్కు ఇప్పటికే రెరా అనుమతులు ఇచ్చింది. ఈ టవర్ల ఎత్తు 240 మీటర్లు ఉంటుంది. ఇవి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఎత్తయిన టవర్లుగానూ, భారతదేశంలోనే అత్యంత ఎత్తయిన ట్రంప్ టవర్లుగానూ నిలవనున్నాయి. దీనికి సంబంధించి త్వరలో జరిగే భూమి పూజకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. మూడేళ్లలో నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ట్రిబెకా డెవలపర్స్, ఐరా రియాల్టీ సంస్థలు వెల్లడించాయి. ముంబయికి చెందిన ట్రిబెకా డెవలపర్ ట్రంప్ బ్రాండ్తో నిర్మాణాలు చేపడుతోంది. ట్రంప్ టవర్స్ పేరుతో దేశంలో ఇప్పటికే 8 ప్రాజెక్టులు ప్రకటించింది. పుణె, ముంబయి, కోల్కతా, గురుగ్రామ్లో నాలుగు ప్రాజెక్టులను పూర్తి చేసింది. దక్షిణ భారతంలో తొలిసారిగా హైదరాబాద్లో ట్రంప్ టవర్స్ను నిర్మించబోతోంది.

**ఒక పెంట్ హౌస్ రూ.62 కోట్లు**

హైదరాబాద్లో ఒక ప్రాజెక్ట్ చేపట్టాలని తాము ఎప్పటి నుంచో అనుకుంటున్నామని, అది ఇప్పటికి సాకారమవుతోందని ట్రిబెకా డెవలపర్ వ్యవస్థాపకుడు కల్పేశ్ మెహతా పేర్కొన్నారు. భూమి ధర మినహాయిస్తే ఈ ప్రాజెక్ట్కు రూ.1700 1800 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. విక్రయం ద్వారా రూ.3500 కోట్ల నుంచి రూ.4200 కోట్ల మేర ఆదాయం సమకూరొచ్చని పేర్కొన్నారు. ఇందులో పెంట్ హౌస్ను గరిష్ఠంగా రూ.62 కోట్లకు విక్రయించినట్లు వెల్లడించారు. "ఈ ప్రాజెక్టు మొత్తం నాలుగు ఎకరాల్లో చేస్తున్నాం. 22 లక్షల స్క్వేర్ ఫీట్ ఇది. మొత్తం 65 అంతస్తుల్లో 450 ఫ్లాట్లు ఉంటాయి. పైకి వెళ్లేకొద్దీ సైజ్ పెరుగుతుంది. కొన్ని పెంట్ హౌస్లు 12 వేల నుంచి 30 వేల స్క్వేర్ ఫీట్ ఉంటుంది. 30 వేల స్క్వేర్ ఫీట్ పెంట్ హౌస్ ను ఒక ఫ్యామిలీ రూ.62 కోట్లకు కొన్నది. రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్లకు అపార్ట్మెంట్ అమ్మే స్థాయికి హైదరాబాద్ వచ్చింది" అని ఐరా రియాల్టీ ఎండీ నర్సిరెడ్డి అన్నారు.



# 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

**హైదరాబాద్, మహా :** తెలంగాణలో ఆహార భద్రతకు ఇక 'స్మార్ట్' రూపం రానుంది. రాష్ట్రవ్యాప్తంగా 3.43 కోట్ల మంది లబ్ధిదారులకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఏర్పాట్లపై మంగళవారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్తోనూ మాట్లాడి ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది లబ్ధిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్ధిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయని చెప్పారు.

**ఏడాదిన్నరలో 16.32 లక్షల కొత్త కార్డులు**

2025 జనవరి 26 నుంచి ఇప్పటి వరకు 16,32,810 కొత్త ఆహార భద్రత కార్డులను జారీ చేసి, వాటి ద్వారా 61,08,544 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. ఆగస్టు 2026 నాటికి రాష్ట్రంలో మొత్తం ఆహార భద్రత కార్డుల సంఖ్య 1.06 కోట్లకు చేరిందన్నారు. తెలంగాణలో ఆహార భద్రత కార్యక్రమం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఇందుకు ప్రభుత్వం చేస్తున్న వ్యయమే నిదర్శనమన్నారు. రేషన్ బియ్యం కోసం ఏటా సుమారు రూ.14 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు మరో రూ.20 వేల కోట్ల వరకు ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు.

**లబ్ధిదారుడికి ఇబ్బంది కలగొద్దు**

సంగారెడ్డి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల తరలింపు, సీటింగ్, భద్రత, కార్డుల పంపిణీతో పాటు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పకడ్బందీగా ప్రణాళిక చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన మినిట్టుమినిట్ షెడ్యూల్ సిద్ధం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. సమాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వాస్తవ లబ్ధిదారులను గుర్తించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని చెప్పారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కార్డుల పంపిణీలో లబ్ధిదారుల గుర్తింపును ధ్రువీకరించి, పూర్తి పారదర్శకతతో కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు పంపాలని, అవసరమైన వ్యయంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు.

**'ప్రతి అర్హుడికీ ఆహార భద్రతే లక్ష్యం**

"తెలంగాణలో 1.06 కోట్ల ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత కల్పిస్తున్నాం. ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. ఇంత భారీ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా లబ్ధిదారుడి చెంతకు తీసుకెళ్లడమే స్మార్ట్ రేషన్ కార్డుల లక్ష్యం" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆహార భద్రత కార్యక్రమం విస్తృతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 1.06 కోట్ల కార్డులు-3.43 కోట్ల లబ్ధిదారులు-ఉచిత సన్నబియ్యం వంటి కీలక అంశాలతో ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాతో పాటు షార్ట్ వీడియోలు, రీల్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, సంగారెడ్డి రాష్ట్రస్థాయి కార్యక్రమంతో పాటు 33 జిల్లాల్లో జరిగే పంపిణీ కార్యక్రమాలను క్రమశిక్షణతో, పారదర్శకంగా, నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.



# చేయూత పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ

**ఆదిలాబాద్ మహా :** ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త పింఛన్ల కోసం ఈ రోజు నుంచి ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. చేయూత పథకం కింద నూతన దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్ నవీకరణ ప్రక్రియను ఐటిడిఏ పీఓ మంద మకరందుతో కలిసి ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్ల వద్ద దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచామని స్పష్టం చేశారు. వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు మాత్రమే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అర్హులైనవారు దరఖాస్తు ఫారంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, ఫోటో, బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్ జత చేయాల్సి ఉంటుందన్నారు. వితంతు పింఛన్ల కోసం గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలని, చేనేత, గీత కార్మికుల దరఖాస్తులను ఎక్సైజ్, హ్యాండ్లూమ్ శాఖల సమన్వయంతో పరిశీలిస్తామన్నారు. ఆన్లైన్ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి అర్హులకు పింఛన్ మంజూరు ప్రొసీడింగ్స్ అందజేస్తామని వివరించారు. దరఖాస్తు చేసుకోవడానికి సుమారు మూడు వారాల సమయం ఉన్నందున ప్రజలెవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని కోరారు. గిరిజన ప్రాంతాల్లో పెసా మొబిలైజర్లు, కోఆర్డినేటర్ల ద్వారా ఆదివాసీలు, ఇతరులకు దరఖాస్తు ప్రక్రియలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంపీడీవో రైసుల్లా, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొత్త పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ పరిశీలన

**యాదగిరిగుట్ట ఆగస్టు 11 మహా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పథకం ద్వారా అందించనున్న నూతన పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో పరిశీలించారు.ఈ సందర్భంగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులతో ఆయన మాట్లాడి వారి సమస్యలు, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.రేపటి నుంచి ఉదయం వేళల్లో సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి, చేయూత పథకం ద్వారా నూతన పెన్షన్లకు అర్హులైన వారి దరఖాస్తులను స్వీకరించేందుకు సహకరించాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సూచించారు.అర్హులైన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు మరియు ఇతర లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఇంటర్ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు

- కొత్త పాఠ్యాంశాల పై అధ్యాపకులు పట్టు సాధించాలి
- డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్
- ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

**వరంగల్, బ్యూరో మహా ;** వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని అలాగే విద్యార్థులకు సదుపాయాలు కూడా మెరుగవుతున్నాయని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. మంగళవారం నర్సంపేట, గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత రాత పుస్తకాల (అన్ రూల్డ్ నోట్ బుక్స్) పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాతపుస్తకాలు లేని కారణంగా రాత అభ్యసనం కోల్పోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సం. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠపుస్తకాలతో పాటు విద్యార్థులకు రాసుకోవడానికి నోట్ బుక్స్ అందించిందని తెలిపారు. పాఠ్యపుస్తకాలతో పాటు రాతపుస్తకాలు ఇవ్వడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు అదనపు భారం తగ్గనున్నట్లు తెలిపారు. త్వరలో బ్యాగ్స్, షూస్ తదితర అన్ని సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఒక్కో విద్యార్థికి 12 లాంగ్ నోట్ బుక్స్ అనగా ఒక్కో విద్యార్థికి దాదాపు రు. 600 ఆదా కానున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయని అందులో మొత్తం 2704 విద్యార్థులకు గాను 32448 నోట్ బుక్స్ పంపిణీ అయినట్లు తెలిపారు. ఈ సంవత్సరం మారిన పాఠ్యాంశాల ప్రకారం 80 మార్కులు వార్షిక పరీక్షల్లో, 20 మార్కులు అంతర్గత మూల్యాంకనం ఉన్నందున అంతర్గత మార్కులకు గాను ఈ నోట్ బుక్స్ ను సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా అధ్యాపకులు మారిన పాఠ్యాంశాలు, సిలబస్ బోధన పై పట్టు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాళ్లు సంపత్ కుమార్,శోభాదేవి, లైబ్రేరియన్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో హర్ ఘర్ తిరంగా..

**రాజేంద్రనగర్ మహా :** మైలార్‌దేవ్‌పల్లి 2 డివిజన్ పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షులు సూర్ రెడ్డి వినయ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు సూర్ రెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ ఐక్యత, అఖండ భారత స్ఫూర్తిని ప్రజల్లో మరింత బలపరిచాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జోగి రవి,అడికే రాజు, మహేందర్, బల్ల శ్రీనివాస్ యాదవ్,గూడూరి అంజి,కొండల్,సురేశ్ యాదవ్,నవీన్ రాతిక్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్ట్‌లపై సీపీఎం ప్రజా ఉద్యమం

- ఆగస్టు29,30,31భువనగిరి నుండి హైదరాబాద్ పాదయాత్ర
- 31న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద సీపీఎం మహాధర్నా
- సీపీఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్




**యాదాద్రి భువనగిరి ఆగస్టు 11 మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించడంలో గత, ప్రస్తుత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని వాటి పరిష్కారం కోసం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కీలక ప్రాజెక్టులుగా ఉన్న బస్వాపురం ప్రాజెక్టు, గంధమల్ల ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు, నవాబ్ పేట రిజర్వాయర్ ప్రాజెక్టు, చిన్న నీటి పారుదల కాలువలైన ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బునాదిగాని, ఆసిఫ్ నహర్ కాలువ పునరుద్ధరణ పనులు పూర్తి చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 29, 30, 31తేదీలలో సీపీఎం చలో హైదరాబాద్ పేరిట రైతులు, నిర్వాసితులు,ప్రజలతో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 29న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి పాదయాత్ర ప్రారంభమై 31న హైదరాబాద్ ఇందిరా ధర్నా చౌక్ కు చేరుకుంటుందన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నా లో రైతులు, వ్యవసాయ కార్మికులు, నిర్వాసితులు, వృత్తి దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 90 శాతం పూర్తయిన బస్వాపురం ప్రాజెక్టుకు మిగతా నిధులు ఇవ్వడంలో జాప్యంపై వివరణ ఇవ్వాలన్నారు. సుమారు 420 కోట్లకు పైచిలుకు డబ్బులు నిర్వాసితులకు చెల్లించవలసి ఉందన్నారు. 80 కోట్లు మంజూరు చేసినట్లు చెబుతున్న ఫైనాన్స్ కమిటీ వద్ద సంవత్సరం నుండి నిధులు నిలిచిపోయాయి. అన్నారు. అరకొర, అత్తెసరు నిధులు కేటాయిస్తూ దశాబ్దాల తరబడి ప్రాజెక్టు పూర్తి చేయకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే సీపీఎం పోరాటం చేస్తుందన్నారు. భూ నిర్వాసితుల రైతుల ఖాతాలో నిధులు జమ చేయాలన్నారు. పాలమూరి రంగారెడ్డి ప్రాజెక్టు ఎదుల రిజర్వాయర్ ద్వారా డిండి ప్రాజెక్టుకు నీళ్లు తేవాలన్నారు. డిండి ప్రాజెక్టు ద్వారా రాచకొండ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి రిజర్వాయర్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ మండలాల గ్రామాలకు గ్రావిటీ ద్వారా సాగు నీరు అందించాలని కోరారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా నవాబుపేటకు నీళ్లు ఇస్తామని సుమారు 15 సంవత్సరాల కింద కాల్వలు తోవ్వారని కానీ అందులో నీళ్లు లేక నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ధర్మారెడ్డిపల్లి కాలువ వెడల్పు పనులు నిలిచిపోయాయి అన్నారు. పిలాయిపల్లి, బునాదిగాని కాలువల పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. కాలువల కింద 30 కల్వర్టులు కట్టవలసి ఉందన్నారు. జిల్లాలో మూసి ప్రక్షాళన, గోదావరి జలాలు అనుసంధానంకై ప్రభుత్వం దగ్గర డిపిఆర్ లేదని విమర్శించారు. బస్వాపురం ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపడానికి పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించి నిధులు కేటాయించాలని, శామీర్పేట కాల్వ ద్వారా బొమ్మలరామారం, బీబీనగర్, భువనగిరి, పోచంపల్లి మండలాలకు సాగునీరు అందించాలన్నారు. *ఈ నెల 16న సాగు తాగునీటి సమస్య పరిష్కారం కోసం వివిధ రాజకీయ పక్షాలతో, ప్రజాసంఘాలతో, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం భువనగిరిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 31న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాకు పెద్ద ఎత్తున అన్ని వర్గాలు తరలిరావాలని యండి జహంగీర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.



# క్యాంపస్ డ్రైవ్

**ఆదిలాబాద్ మహా:** యువత ప్రభుత్వం, ప్రముఖ సంస్థలు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం మావల మండల కేంద్రంలో టాస్క్, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.గ్రామీణ, పట్టణ ప్రాంత అభ్యర్థులకు ప్రసిద్ధ సంస్థల్లో ఉద్యోగాలు సాధించేందుకు ఇటువంటి క్యాంపస్ డ్రైవ్‌లు ఎంతో దోహదపడతాయని అన్నారు. యువతకు లభించే ఉద్యోగావకాశాలను వదులుకోకుండా, లభించిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉద్యోగాల్లో రాణించడానికి అవసరమైన శిక్షణ, మార్గదర్శకాలను జిల్లా యంత్రాంగం నిరంతరం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న రీజనల్ టాస్క్ స్కిల్లింగ్ సెంటర్ ద్వారా ప్రాథమిక కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి పలు సాంకేతిక నైపుణ్యాలలో శిక్షణ పొందాలని కోరారు. శిక్షణ కావాల్సిన విద్యార్థులు జిల్లా ఉపాధి కల్పనాధికారిని లేదా టాస్క్ మేనేజర్‌ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి మిల్కా, టాస్క్ మేనేజర్ సాయి, టిసిఎస్ ప్రతినిధులు శ్రవణ్, సాయి మణికంత, శీతల్, కళాశాల ప్రిన్సిపాల్ పున్నారావు, అధ్యాపకులు, వివిధ విభాగాల సిబ్బంది, ఉద్యోగార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాగమయికి అంబేద్కర్‌నగర్ వాసుల ఆత్మీయ శుభాకాంక్షలు

- అంబేద్కర్ నగర్ కాలనీ లో ఘనంగా జన్మదిన వేడుకలు..
- ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు గ్రామస్తుల ప్రశంసలు.

**సత్తుపల్లి, ఆగస్టు 11: మహా :** నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని కిష్టారం అంబేద్కర్‌నగర్ కాలనీ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా సమస్యలపై స్పందిస్తున్న ఎమ్మెల్యేకు కాలనీవాసుల ప్రశంసలు..ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. అంబేద్కర్‌నగర్ సహా పరిసర కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ స్పందిస్తూ, ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆపద సమయంలో తమ సమస్యలను పట్టించుకుని, కాలనీల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు తమ అభిమానాన్ని చాటుకోవడానికే జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.

**ఎమ్మెల్యేకు కాలనీ పెద్దల ఆశీర్వాదాలు...**

ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ప్రజాక్షేత్రంలో నిరంతరం ముందుకు సాగాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. శాసన సభ్యురాలు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని పెద్దలు ఆశీస్సులు అందజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆమె చేస్తున్న కృషి కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్, బీసీ కాలనీ పెద్దలు నక్క పిచ్చయ్య, నక్క సుందరం, కదారి మదీనా, కొత్త సాంబయ్య, పాలకుర్తి వెంకటేశ్వరరావు, పాలకుర్తి ప్రభాకర్, మారోజు నాగరాజు, పాలకుర్తి పుల్లయ్య, పాలకుర్తి ప్రసాద్, కొండ నాగరత్నం, నక్క భాగ్యమ్మ, వాడపల్లి నాగమణి, జక్కం రాంబాబు, మారోజు అశోక్ కుమార్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్మికుడి మృతిపై సమగ్ర విచారణ జరపాలి

- మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి
- మణుగూరు ఏరియా ఎస్ఓ టు జీఎంకు ఏఐటీయూసీ వినతి
- లేకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరిక



**మణుగూరు, మహా :** మణుగూరు ఓసీ4లోని దుర్గా కంపెనీలో లోడర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న రంగ్ బహదూర్ పటేల్ మృతిపై సమగ్ర విచారణ జరిపి, ఆయన కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై రామ్‌గోపాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మణుగూరు ఏరియా ఎస్ఓ టు జీఎం దివ్వల రామారావుకు ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. రంగ్ బహదూర్ పటేల్ మృతి అనుమానాస్పదంగా ఉందని రామ్‌గోపాల్ ఆరోపించారు. దుర్గా కంపెనీలో కార్మికులు నివసించే క్యాంపు ప్రాంతాన్ని ఏఐటీయూసీ నాయకులు పరిశీలించగా అక్కడ పరిస్థితులు నివాసయోగ్యంగా లేవన్నారు. పరిసరాల్లో అపరిశుభ్రత, చెత్తాచెదారం, చెట్ల పొదలు ఉన్నాయని, పాములు, పందుల సంచారంతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

**కుటుంబ సభ్యులను బెదిరింపులా..?**

మృతి చెందిన ఓసి4 దుర్గ ఓబి కంపెనీ కార్మికుడు రంగు బహదూర్ పటేల్ ను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అనంతరం అక్కడ ఆయన సన్నిహితులు, బంధువుల నుంచి సెల్‌ఫోన్లు తీసుకొని, వారిని బెదిరించి బలవంతంగా సంతకాలు చేయించారని దుర్గా కంపెనీ యాజమాన్యంపై రామ్‌గోపాల్ ఆరోపించారు. కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి మృతదేహాన్ని తరలించారని పేర్కొన్నారు. ప్రమాదం జరిగినప్పుడు కార్మికుడిని మణుగూరు ఏరియా సింగరేణి ఆసుపత్రికి తీసుకెళ్లకుండా భద్రాచలం ఆసుపత్రికి తరలించడంపైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కంపెనీలో పనిచేసే కార్మికుడు మృతి చెందితే బాధిత కుటుంబానికి అండగా నిలిచి న్యాయం చేయాల్సిన యాజమాన్యం, వారిపైనే దౌర్జన్యానికి పాల్పడిందనే ఆరోపణలు తీవ్రంగా పరిగణించాలన్నారు. సింగరేణి యాజమాన్యం ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌గా కార్మికుడి మృతిపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్పందించని పక్షంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎంవి రామ్ నరసయ్య, జాయింట్ సెక్రటరీ జి పుల్లారావు, ఆఫీస్ బేరర్ ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంఘం సమావేశాన్ని జయప్రదం చేయండి

**వలిగొండ, ఆగస్టు 11, మహా న్యూస్ :** ఈ నెల 13న వలిగొండలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే రైతు సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం సమావేశానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. రైతు వ్యతిరేక చట్టాల రద్దు, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు తదితర డిమాండ్లపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. నవంబర్ 18 నుంచి 22 వరకు నల్లగొండలో జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభల విజయవంతానికి కార్యాచరణ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి సీఐటీయూ జాతీయ నాయకులు ఎస్. వీరయ్య, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, రాష్ట్ర నాయకులు ఎండీ జహంగీర్ హాజరుకానున్నారు.

# క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలి

- బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి
- ప్రభుత్వ శాఖల పనితీరుపై అవగాహన అవసరం
- విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, మహా :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని, చదువుతోపాటు సామాజిక అవగాహన పెంపొందించుకుని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం మణుగూరులోని జెడ్పీహెచ్ఎస్ కోఎడ్యుకేషన్ పాఠశాలను ఆయన సందర్శించారు. ఉదయం విద్యార్థులతో కలిసి ప్రార్థన గీతంలో పాల్గొని, అనంతరం వారితో కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థుల చదువులు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువును కేవలం మార్కులకే పరిమితం చేయకుండా సమాజం, ప్రభుత్వ వ్యవస్థ, ప్రజలకు అందుతున్న సేవలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

**ప్రభుత్వ శాఖల పనితీరు తెలుసుకోవాలి**

ప్రభుత్వ శాఖలు ఎలా పనిచేస్తాయి, ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తాయి, అత్యవసర పరిస్థితుల్లో ఆయా శాఖల పాత్ర ఏమిటనే విషయాలను విద్యార్థులు తెలుసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎంపీడీవో, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, గ్రామపంచాయతీ తదితర శాఖల విధులు, బాధ్యతలను విద్యార్థులకు వివరించారు. రెవెన్యూ శాఖ ద్వారా భూములు, రెవెన్యూ రికార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితర సేవలు అందుతాయని, ఎంపీడీవో కార్యాలయం గ్రామీణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, గ్రామపంచాయతీల సమన్వయంలో కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. పోలీస్ శాఖ శాంతిభద్రతలు, ప్రజల భద్రత, చట్టాల అమలుకు బాధ్యత వహిస్తుందని, అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలు చేపడుతుందని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, వైద్య, అత్యవసర సేవలు అందిస్తుందని చెప్పారు. గ్రామపంచాయతీల ద్వారా పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, స్థానిక అభివృద్ధి వంటి సేవలు అందుతున్నాయని తెలిపారు.

**చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి**

ప్రభుత్వంలోని ప్రతి శాఖ అంతిమంగా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే పాయం పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలంటే ప్రభుత్వ వ్యవస్థ, ప్రజాసేవలు, సామాజిక బాధ్యతలపై అవగాహన అవసరమన్నారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక అవగాహన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రతిభను చాటుకోవాలని సూచించారు.

**రూ.4.15 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు**

**వైద్య చికిత్సలకై లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే పాయం...**

అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు మొత్తం రూ.4.15 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య చికిత్సల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వచ్చి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడంతోపాటు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. సీఎంఆర్ఎఫ్ సాయం పొందిన లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కలబోయిన మాధవరావు, మణుగూరు ఎస్సై నగేష్ కుమార్, అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు కుర్రం రవి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మండల జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చ

**కుషాయిగూడ, మహా :** ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, అర్హులైన పేదలకు ఇళ్ల మంజూరు తదితర అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరితో చర్చించారు. నియోజకవర్గ పరిధిలో పథకం అమలులో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, అర్హులైన కుటుంబాలకు ఇళ్ల మంజూరు ప్రక్రియ, పెండింగ్ అంశాలను కలెక్టర్ మను చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సచివాలయంలో సంబంధిత అధికారులతోనూ చర్చించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని బండారు లక్ష్మారెడ్డి కోరారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- **అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి..**
- **సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలి**
- **ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే పాయం సమీక్ష**



**మణుగూరు, మహా :** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, మంజూరైన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మంగళవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక, మణుగూరు మండలాల ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఉదయం పినపాక మండలం, మధ్యాహ్నం మణుగూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులతో వేర్వేరుగా సమావేశమై గ్రామాల వారీగా సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు.

**- గ్రామాల వారీగా సమస్యలపై ఆరా..**

తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం, విద్యుత్, సాగునీటి వసతులతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ భవనాలకు సంబంధించిన సమస్యలను ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. రేషన్, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాల అమలు తీరుపైనా సమీక్షించారు. గ్రామాల్లో ఇప్పటికే మంజూరైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా పనులు, పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలలు తదితర మౌలిక వసతుల పనుల ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

**అర్హులైన ఒక్కరూ మిగలొద్దు..**

ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమం, పెన్షన్లు, రేషన్, మహిళా సంక్షేమం, విద్య, వైద్య పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అర్హత ఉన్నప్పటికీ పథకాలు అందని వారి వివరాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. అభివృద్ధి పనులను ప్రారంభించడంతో సరిపెట్టకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడొద్దని సూచించారు. గ్రామాల్లో అత్యవసరంగా పరిష్కరించాల్సిన సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

**సమన్వయంతోనే అభివృద్ధి..**

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ప్రజాప్రతినిధులు వారధిగా వ్యవహరించాలని పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, మండల నాయకులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందన్నారు. పినపాక, మణుగూరు మండలాల్లోని ప్రతి గ్రామానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమావేశాల్లో పినపాక, మణుగూరు మండలాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టుల పాత్ర అభినందనీయం

- **ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**
- **ఎమ్మెల్యే కూనంనేని షాబీర్ కి సన్మానం**

భద్రాద్రి కొత్తగూడెం, మహా: ప్రభుత్వాలను నిలదీసి నిగ్గదీయడంలోనూ ప్రజలను చైతన్యవంతం చేయడంలోనూ కమ్యూనిస్టు పార్టీల పాత్ర బహు అభినందనీయమని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. ప్రజా చైతన్య యాత్రల రథసారదులైన ఎమ్మెల్యే కూనంనేనికి, సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాకు మంగళవారం ఆచార్య డాక్టర్ మద్దెల పూల దండలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు నిత్యం పోరాడుతూ వాటి పరిష్కారానికి కృషి చేయడం తీరు మరువలేనిదన్నారు. ప్రజలను చైతన్య పరచడంలోనూ ప్రభుత్వాలను నిగ్గదీసి సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలను నిర్వహించడంలోనూ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల మరణించిన కార్మిక సంఘం నేత పిటి నాయుడు కుటుంబాన్ని ఎమ్మెల్యే తోపాటు శివకుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు, సిపిఐ పార్టీ ప్రముఖ నాయకులు వాసిరెడ్డి మురళి, దుర్గరాశి వెంకన్న, రామంచి శ్రీనివాస్, సంఘ నాయకులు అపరబాలు అల్లి శంకర్, రాజేశ్వర రావు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హామీలు మరిచి పాలన సాగిస్తే ప్రజలు సహకరించరు

- **సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని**
- **ప్రజాస్వామ్య పరిరక్షణకు మార్పు అవసరం**
- **ప్రజా చైతన్య యాత్రకు ఘన స్వాగతం**
- **ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ**

**జూలూరుపాడు, మహా:** కేంద్రంలో మోడీ సర్కార్ నియంతృత్వ పోకడలు రాష్ట్రంలో హామీలను గాలికి వదిలి ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు విమర్శించారు. ప్రజా చైతన్య యాత్ర మంగళవారం జూలూరుపాడు చేరుకుంది. పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలుకుతూ ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన సెంటర్లో ఏర్పాటుచేసిన మీటింగ్ లో సాంబశివరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏట రెండు కోట్ల ఉద్యోగాలు ఖాతాలో 15 లక్షలు, జమ ఉపాధి కల్పన వంటి కీలక హామీలను పక్కనపెట్టి మత విద్వేషాలతో కాలం వెల్లదీస్తుందని ఆరోపించారు. నీట్ కుంభకోణంతో లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును చీకట్లో పడేసిందని, దీనికి నిరసనగా జంతర్ మంతర్ వేదిక గా విద్యార్థులు, యువత సాగించిన పోరాటం మోడీ దిమ్మతిరిగేలా షాక్ ఇచ్చారని, దేశ సంపదను కొంతమంది కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో త్వరితగతిన సామాజిక, రాజకీయ మార్పు రావాల్సిన అవసరం ఉందని, అందుకోసం సిపిఐ నడుం బిగిస్తుందని తెలిపారు. యాత్రలో భాగంగా అనంతారం, గాంధీనగర్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి, కొత్తగూడెం మేయర్ మూడు గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రనరేంద్ర కుమార్, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ఎస్కే ఫయుం, వరక అజిత్, సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఎస్కే నాగుల్ మీరా, ఎల్లంకి మధు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** వందేమాతరం..వందేమాతరం...నినాదాలతో కొత్తగూడెం పట్టణ వీధులు మార్మోగిపోయాయి. కేంద్ర రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' భారీ ర్యాలీలో ప్రజలందరినీ భాగస్వాములు చేస్తూ స్వాతంత్ర్య దినోత్సవ శుభసమయాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ బిజెపి కేంద్ర రాష్ట్ర నాయకత్వాల పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ మంగళవారం పెద్ద ఎత్తున జరిగింది. మాజీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీదర్ రెడ్డి జాతీయ జెండాను ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ తిరంగా యాత్ర బస్టాండ్ సెంటర్, అండర్ గ్రౌండ్, సింగరేణి సూపర్ బజార్ సెంటర్, గణేష్ టెంపుల్ సెంటర్, ఓల్డ్ డిపో సెంటర్, గోధుమ వాగు బ్రిడ్జి పైనుండి లక్ష్మీదేవిపల్లి వరకు జరిగింది. అయితే ఈ యాత్ర ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరాలి అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తిరంగా ర్యాలీని విజయవంతం చేయడానికి భారీ ర్యాలీలు, తిరంగా యాత్రలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు మండలాలు నియోజకవర్గ కేంద్రాలలో బిజేవైఎం పార్టీ శ్రేణుల భాగస్వామ్యంతో భారీ తిరంగా ర్యాలీలు బైక్ యాత్రలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ ఈ 'తిరంగా యాత్ర' ఏ ఒక్క రాజకీయ పార్టీకో పరిమితమైనది కాదన్నారు. కుల మత ప్రాంతీయ భేదాలను విస్మరించి భారతీయులందరూ ఐక్యంగా పాల్గొనాల్సిన జాతీయ పండుగన్నారు. మన త్రివర్ణ పతాకం భారతదేశ ఆత్మగౌరవానికి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలకు ప్రతీకని పేర్కొన్నారు. ఈ తిరంగా యాత్ర ద్వారా జాతీయ సమైక్యతను చాటి చెప్పడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, భోగి కృష్ణ, బిక్షపతి, హర్ ఘర్ తిరంగా కన్వీనర్ గోపి, కో కన్వీనర్ కోల హరీష్, నరేష్, జిల్లా కార్యదర్శులు పుణ్యా నాయక్, మురళి, దురిశెట్టి కుమార్, వీర మధుసూదన్, భీమల్ జైన్, జిల్లా కోశాధికారి ముకుంద రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు భాగ్యలక్ష్మి, భూక్య దివ్యశ్రీ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మోహనకృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు భూక్య స్వాతి, కిషన్ మోర్చా అధ్యక్షులు దుర్గా శ్రీనివాసరావు, కృష్ణ ఓబిసి మోర్చా అధ్యక్షులు జటంగి కృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షులు చాపల మడుగు రాకేష్ బాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు జటంగి కృష్ణ, మైనార్టీ మోర్చా అధ్యక్షులు రహీం, మీడియా కన్వీనర్ రామారావు, దార్మిక సెల్ కన్వీనర్ కస్తూరి సుధాకర్, లేబర్ సెల్ కన్వీనర్ గుమలాపురం సత్యనారాయణ, వివిధ మండలాధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు విద్యార్థి విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# డీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ నెలవారీ నేర సమీక్ష సమావేశం

**యాదాద్రి భువనగిరి ఆగస్టు 11 మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ ఆధ్వర్యంలో భువనగిరి డి ఎ ఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో మంగళవారం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు మరియు ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలోని వివిధ నేరాలకు సంబంధించిన కేసులపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించి, కేసుల దర్యాప్తు మరియు సత్వర పరిష్కారానికి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ వారీగా ఫోక్సో కేసులను సమీక్షించారు. ముఖ్యంగా ఫోక్సో సైబర్ టిఫ్ లైన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, సకాలంలో దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో నమోదైన ఎన్ డి పి ఎస్ కేసుల పురోగతిని సమీక్షించి, సమర్థవంతమైన దర్యాప్తుతో కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న ఎస్సీ ఎస్టీ కేసులను సమీక్షించి, దర్యాప్తును వేగవంతం చేసి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియోకాలంగా పెండింగ్లో ఉన్న ఇన్వెస్టిగేషన్ కేసులను గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలకు సంబంధించిన డిస్పోజల్ కేసులను సమీక్షించి, నిబంధనల ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే పిటిషనర్లను ఎస్ హెచ్ ఓ లు తప్పనిసరిగా వ్యక్తిగతంగా కలుసుకుని, వారి సమస్యలను తెలుసుకుని, ప్రతి పిటిషన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు కఠినంగా ఆదేశించారు. రాబోయే పండుగల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుని, జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీసులు గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో పాట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ, నేరాల నియంత్రణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, కేసుల సత్వర దర్యాప్తు మరియు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ సూచించారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ స్పష్టం చేశారు.



# ఏఐటీయూసీ నేత గట్టయ్యను సన్మానించిన కార్మికులు

- **శుభాకాంక్షలు తెలిపిన బిఎంఎస్ నేత మొగిలిపాక రవి**

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శిగా నియమితులైన జె.గట్టయ్యను కార్మికులు ఘనంగా సన్మానించారు. మంగళవారం ఏరియాలోని క్వాలిటీ డిపార్ట్మెంట్ కి చెందిన కార్మికులు బిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ మొగిలిపాక రవి ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా మొగిలిపాక రవి మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్వాలిటీ డిపార్ట్మెంట్ లోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారాన్ని దృష్టిలో ఉంచుకొని వాటిని పరిష్కరించేందుకు తమతో కలిసి రావాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆర్ సి హెచ్ పి. హెచ్ ఓ డి లింగ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిక్షపతి, మొగిలి పాక రవి, దివ్య, కేరన్, దేవి, నస్రిన్, పూర్ణచంద్రరావు, సాంబశివరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వన మహోత్సవం

**..తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

బెల్లంపల్లి, మహా: కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వనమహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నాడు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రంగ రామన్న, కంటేవాడ నాగేష్ ముద్ద కోశాధికారి కజ్జం రమేష్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం నాడు ఉదయం 7:30 గంటలకు బెల్లంపల్లి ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి వద్ద వన మహోత్సవ కార్యక్రమంలో చెట్లు నాటేందుకు సభ్యులందరూ యూనిఫామ్ లో తప్పకుండా రావాలని సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతిరమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ గారు & హాస్పిటల్స్ సూపరిడెంట్ వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు.



# కట్ట మైసమ్మ ఆలయ అష్టమ వార్షికోత్సవం

**కుషాయిగూడ, మహా:** .శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం అష్టమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గిరి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, స్థలశుద్ధి, భూతోచ్చాటనం, అఖండ దీపస్థాపన, చండీయంత్ర ఆవాహనం నిర్వహించారు.అష్టోత్తర సుగంధ ద్రవ్యాలతో మూలవిరాట్‌కు 108 కలశాలతో మహాకుంభాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సభ్యుడు సంగిశెట్టి రవీంద్రసాగర్, ఓబీసీ జిల్లా కోకన్వీనర్ సబితా యాదవ్, హర్‌ఘర్ తిరంగా మల్లాపూర్ డివిజన్ కన్వీనర్ గోపు రాజేశ్వర్ పటేల్, రవి గంగాధర్, శ్రీధర్‌రెడ్డి, రాములు నాయక్, యాదగిరి, వి.నర్సింహ, శ్రీను యాదవ్, ఆవుల లింగేశ్వర్, ఉత్తర మాదాసి, సువాసిని, పావని తదితరులు పాల్గొన్నారు.



# చౌదర్ గూడా గ్రామంలో వైభవంగా అమ్మవారి బోనాలు...

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలం చౌదర్ గూడా గ్రామంలో గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం, గ్రామస్తులతో కలిసి మంగళవారం అమ్మవారికి డప్పుల దరువులతో శివసత్తుల పూనకాలతో వైభవంగాబోనాలు సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. సమృద్ధిగా వర్షాలు పడాలి గ్రామస్తులు సుఖసంతోషాలతో సౌభాగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నానని గ్రామ సర్పంచ్ మల్చలం లక్ష్మీ లింగం తెలిపారు.

# సొంత నిధులతో అమ్మవారి ఆలయంలో అభివృద్ధి పనులు..



**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ 118 డివిజన్ ఘన్సిమియాగూడ పరిధిలో దాదాపు 15 లక్షలసొంత నిధులతో షాపూర్ సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ శ్రీ రేణుక ఎలమ్మ ఆలయంలో షెడ్డు, సిసి రోడ్ పనులను షాపూర్ సర్పంచ్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజ్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ ముదురాజ్, 118 డివిజన్ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్, 119 ప్రెసిడెంట్ బొబ్బిలి శేకర్, చిన్న గోల్కొండ బ్యాంక్ చైర్మన్ దవణాకర్ గౌడ్,సర్పంచులు కోటేశ్వర్ గౌడ్, రవి నాయక్, పార్టీ రాష్ట్ర నాయకులు గణేష్ గుప్తా,చంద్రరెడ్డి,మహేందర్రెడ్డి,గోపాల్ నాయక్, ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్, ప్రవీణ్ గౌడ్, మురళి, గడ్డం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ యాదయ్య గౌడ్ మాజీ సర్పంచ్ సిహెచ్ దేవిక జగన్, రమేష్ యాదవ్, దండు ఇస్తరి,అమ్మవారి ఆలయ మాజీ చైర్మన్ రామ్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిపై దాడి ఘటనపై బాలల హక్కుల కమిషన్ సీరియస్

**శ్రీ చైతన్య పాఠశాల భద్రతా లోపాలపై ఆరా**
**సీసీ కెమెరాలు లేకపోవడంపై ఆగ్రహం**



**కుషాయిగూడ, మహా :** దమ్మాయిగూడలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఓ విద్యార్థిపై తోటి విద్యార్థులు దాడి చేసిన ఘటనపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తీవ్రస్థాయిలో స్పందించింది. విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందా? భద్రతా నిబంధనలు ఎందుకు పాటించలేదు? అనే అంశాలపై కమిషన్ సీరియస్‌గా ఆరా తీసింది. ఈ ఘటనపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అలాగే జవహర్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సైదులుతో మాట్లాడి ఘటనకు సంబంధించిన పరిస్థితులు, ఇప్పటివరకు తీసున్న చర్యలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.. సుమారు 600 మంది విద్యార్థులు చదువుతున్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల భద్రత కోసం తగిన సీసీ కెమెరాల వ్యవస్థ లేకపోవడంపై కమిషన్ తీవ్రంగా స్పందించినట్లు తెలిసింది. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్న విద్యాసంస్థలో భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేసింది. విద్యార్థులపై దాడులు, వేధింపులు లేదా ఇతర అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు వాస్తవ పరిస్థితులను గుర్తించేందుకు, బాధ్యులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు కీలకంగా ఉంటాయని పేర్కొంటూ, పాఠశాలలో భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని సూచించింది.ఈ నేపథ్యంలో మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లా డీఈవో తక్షణమే ఈ వ్యవహారంపై దృష్టి సారించి, దమ్మాయిగూడ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, పాఠశాల యాజమాన్యం అనుసరిస్తున్న నిబంధనలు తదితర అంశాలపై సమగ్ర ిచారణ చేపట్టాలని కోరారు.విచారణలో పాఠశాల యాజమాన్యం నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించింది. విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదనే స్పష్టమైన సందేశాన్ని ఈ ఘటన ద్వారా కమిషన్ ఇచ్చినట్లయింది.




## ఎల్ఆర్ఎస్ అమలుపై సమీక్ష సమావేశంలో జోన్‌లో కమిషనర్ చంద్రకళ

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్, జీహెచ్ఎంసీ కార్యాలయంలో జోనల్ కమిషనర్ చంద్రకళ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరేషన్ స్కీం)లోలఅర్హత కలిగిన దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్స్ జారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు.శంషాబాద్ జోన్ పరిధిలో,, ఆదిబట్ల సర్కిల్-15, బడంగ్‌పేట్ సర్కిల్-16, జల్‌పల్లి సర్కిల్-17, శంషాబాద్ సర్కిల్-18 కు చెందిన వార్డు అధికారులతో సమావేశం పాల్గొన్నారు. ఆయా సర్కిళ్లలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్ దరఖాస్తులు, ఫీజు చెల్లింపులు ప్రొసీడింగ్స్ జారీ ప్రక్రియపై జోనల్ కమిషనర్ చంద్రకళ సమీక్షించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హత కలిగిన దరఖాస్తుదారుల నుంచి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్స్ లో ఎలాంటి జాప్యం లేకుండా జారీ చేయాలన్నారు.ఈ మొత్తం ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి వార్డులో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ కేసులను వార్డు వారీగా సమీక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై స్పష్టమైన సమాచారం అందిస్తూ, వారి సందేహాలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ శ్రీ కెఎన్ మెహ్రా, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పెంబర్తి లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి

**నూతన గ్రామ కమిటీ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు ఇనగాల**

**హనుమకొండ, మహా ;**హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. హసన్‌పర్తి మండల అధ్యక్షుడు ఆర్. అశోక్, ఇన్‌చార్జ్ ఈర్ల చిన్ని సంయుక్త ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నూతన కమిటీ శ్రేణులు చురుగ్గా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండల సర్పంచ్ ల సంఘం ఎన్నిక

- అధ్యక్షుడిగా భూక్య ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కొర్సా రమేష్ ఏకగ్రీవ ఎన్నిక
- ఎన్నికైన సర్పంచ్ లను సన్మానించిన లేళ్ళ

**జూలూరుపాడు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల కేంద్రంలో మంగళవారం మండల సర్పంచ్ ల సంఘం నూతన కమిటీని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సర్పంచ్ ల సంఘం మండలం అధ్యక్షుడు గా అన్నారపాడు సర్పంచ్భూక్య ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా సాయిరాం తండా సర్పంచ్ బానోత్ సుమలత, సహాయ కార్యదర్శులుగా శంభుని గూడెం సర్పంచ్ తాటి సువార్త, మాచినపేట సర్పంచ్ బానోత్ కృష్ణ, నర్సాపురం సర్పంచ్ సంఘం లక్ష్మి కుమారి తోపాటు, కోశాధికారిగా వినోబా నగర్ సర్పంచ్ గంగావత్ నవీన్, ప్రచార కార్యదర్శిగా గుండ్లరేవు సర్పంచ్ భూక్య చంద్రబాబు, గౌరవ సలహాదారులుగా సూరారం సర్పంచ్ చింతా జగన్నాథం, మాచినేనిపేట తండా సర్పంచ్ లాకావత్ రెడ్డి ని ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన మండల సర్పంచ్ ల సంఘం ప్రతినిధులను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి ఎన్నికైన వారిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**హనుమకొండ, మహా ;**ఈ నెల 16న పరకాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.

మంగళవారం హనుమకొండ ఐడీఓసీ సమావేశ మందిరంలో అధికారులతో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు దిశానిర్దేశం చేశారు. హెలిప్యాడ్, బహిరంగ సభ, దయాస్, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ తదితర ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని సూచించారు.

సీఎం పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని, తమకు అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు .ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డిపీఆర్వో అయూబ్ ఆలీ, డీఆర్‌డీఓ మేన శ్రీను, పరకాల మున్సిపల్ కమిషనర్ పవన్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేతా, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్పు కోసమే జనచైతన్య యాత్ర

- ధరల నియంత్రణలో మోదీ ప్రభుత్వం ఘోర వైఫల్యం.
- ప్రజలపై భారాన్ని పెంచుతూ.. అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లింపు.
- బీజేపీ విధానాలపై సీపీఐ నేత భాగం హేమంతరావు ధ్వజం



**ఖమ్మం, మహా:** ప్రజా వ్యతిరేక విధానాలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, పన్నుల భారం, పెరుగుతున్న ఆదాయ వ్యత్యాసం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి.. వారిలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా జనచైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ధరలను నియంత్రించడంలో మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి ప్రజల కుటుంబ బడ్జెట్లు ఛిన్నాభిన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జనచైతన్య యాత్రలో భాగంగా మంగళవారం కొనిజర్ల మండలంలో సీపీఐ నేతలు విస్తృతంగా పర్యటించారు. రామనరసయ్య నగర్‌లో ప్రారంభమైన యాత్ర అన్నవరం, తుమ్మలపల్లి, తనికెళ్ల, అమ్మపాలెం, చిన్న గోపతి, రెడ్డిగూడెం, కాండ్లవనం, కాచవరం, కొండవనమాల, పెద్దమునగాల తదితర గ్రామాల మీదుగా కొనసాగింది. ప్రతి గ్రామంలోనూ ప్రజలు యాత్రకు ఘన స్వాగతం పలికారు. స్థానిక సమస్యలను యాత్ర బృందం దృష్టికి తీసుకురావడంతో పాటు పలువురు ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు.

**ధరల భారం.. పన్నుల భారం**

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో భాగం హేమంతరావు మాట్లాడుతూ.. 2014 నుంచి దేశంలో అనేక మార్పులు తీసుకొచ్చామని కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని అన్నారు. సామాన్యుడిపై పన్నుల భారం, ధరల భారం నిరంతరం పెరుగుతోందని విమర్శించారు. ప్రజల ఆదాయం పెరగకపోయినా ఖర్చులు మాత్రం విపరీతంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో రాజకీయ అవినీతి తీవ్రస్థాయికి చేరిందని ఆయన ఆరోపించారు. ప్రజల విశ్వాసం, ఆధ్యాత్మిక భావాలతో ముడిపడిన అంశాల్లోనూ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు.

**నల్లధనం ఎక్కడ?**

విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తిరిగి దేశానికి తీసుకొచ్చి ప్రజలకు ప్రయోజనం కల్పిస్తామని గతంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని హేమంతరావు ప్రశ్నించారు. కోట్లాది రూపాయల రుణాలను బ్యాంకులకు ఎగవేసి విదేశాలకు వెళ్లి విలాసవంతమైన జీవితం గడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మరోవైపు సామాన్య ప్రజలపై మాత్రం పన్నులు, ధరల రూపంలో భారాలు మోపుతోందని మండిపడ్డారు.

**మతం పేరుతో అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లింపు**

మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించి దేశ ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని హేమంతరావు ఆరోపించారు. దేశ సంపదను కొద్ది మంది పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా మళ్లిస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, రైతులు-కార్మికుల సమస్యలు వంటి అసలు ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా.. మతం, భావోద్వేగ అంశాలను ముందుకు తెచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని అన్నారు.

**ప్రజల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి**

మోదీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే దేశ భవిష్యత్తు మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని హేమంతరావు హెచ్చరించారు. ప్రజల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని.. వాటి పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రబాబు, దొండపాటి రమేష్, మండల పార్టీ కార్యదర్శి గడల భాస్కరరావు, వైరా మండల పార్టీ కార్యదర్శి యామాల గోపాలరావు, తనికెళ్ల గ్రామ శాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వరరావు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, సీతామహాలక్ష్మి, సింగు నరసింహారావు, కొండపర్తి గోవిందరావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మిడికంటి వెంకట్‌రెడ్డి, కంపసాటి వెంకన్న, ఏదులాపురం కౌన్సిలర్ శ్రీజ, సుదర్శన్‌రెడ్డి, ఆనందరావు, గొడ్డుగరుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య .**



**యాదాద్రి, మహా** యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగ భద్రత, సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లపై ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ సన్మానం కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. తమ సమస్యలను పరిష్కరించి, ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఉద్యోగుల ప్రతినిధులు వివరించిన సమస్యలను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సానుకూలంగా విని, యాదాద్రి దేవాలయ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.యాదాద్రి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సమావేశంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లను బోర్డు దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించి, 15 రోజుల వ్యవధిలో సమస్యల పరిష్కారంలో స్పష్టమైన పురోగతి సాధించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు.ఉద్యోగుల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే గారు చూపిన సానుకూల స్పందన పట్ల యాదాద్రి దేవాలయ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఎమ్మెల్యే తీసుకునే చర్యలకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు.యాదాద్రి దేవస్థానంలో సేవలందిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు.

## యూనిఫామ్‌ల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



**హనుమకొండ, మహా;** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ల తయారీలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను, మహిళా సంఘాల ప్రతినిధులను ఆదేశించారు.మంగళవారం పరకాల మండలం నాగారం గ్రామంలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు కేటాయించిన పాఠశాల యూనిఫామ్‌ల కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎన్ని యూనిఫామ్‌లు కుట్టారు, వస్త్రం నాణ్యత ఎలా ఉంది, కుట్టు ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతోంది తదితర వివరాలను మహిళా సంఘాల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. కుట్టిన యూనిఫామ్ లను స్వయంగా పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే యూనిఫామ్‌లు నాణ్యమైన వస్త్రంతో, కొలతలకు అనుగుణంగా, చక్కటి కుట్టుతో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆగస్టు 15లోగా ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఒక యూనిఫామ్ అందేలా చర్యలు తీసుకోవాలని, ఆగస్టు 30లోగా రెండో యూనిఫామ్‌ను కూడా అందించే విధంగా కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్‌లు అందించడంతో పాటు మహిళా సంఘాలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పించేలా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

**అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

అనంతరం నాగారం గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పరిశీలించారు. కేంద్రంలోని చిన్నారులను ఆప్యాయంగా పలకరించి, మధ్యాహ్న భోజనం చేశారా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పిల్లలకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.

ఈ పర్యటనలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శేషాద్రి, డీఆర్‌డీఓ మేన శ్రీను, జడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రామకృష్ణ, నాయబ్ తహసీల్దార్ ఆరెపల్లి సుమన్, డీపీఎం రాజేంద్రప్రసాద్, గ్రామ సర్పంచ్ రమాదేవి, ఇతర అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- ఎన్ఎంఆర్ఈసీలో నూతన బీటెక్ విద్యార్థులకు ఘన స్వాగతం



**ఘట్కేసర్, మహా ఆగస్టు 11:** నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో నూతన బీటెక్ విద్యార్థుల కోసం "ఓరియంటేషన్ ప్రోగ్రామ్2026" ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎన్.వి. రమేష్ విద్యార్థులు పాఠశాల నుంచి ప్రొఫెషనల్ విద్యలోకి అడుగుపెడుతున్నందున బాధ్యత, క్రమశిక్షణ, స్వీయ అభ్యాసంతో చదువుపై దృష్టి పెట్టాలని, నల్ల మల్లారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి నల్ల మల్లారెడ్డి సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, విలువలు పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడే సమర్థవంతమైన నిపుణులుగా ఎదగాలని, కళాశాల చైర్‌పర్సన్ కేతిరెడ్డి సంధ్యావళి రెడ్డి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి యాజమాన్యం పూర్తి మద్దతు ఉంటుందని, డైరెక్టర్ డాక్టర్ దివ్య నల్లా ఇంజినీరింగ్ విద్య పుస్తకాలకే పరిమితం కాకుండా "వై, వాట్, హౌ" విధానంలో సమస్యలను విశ్లేషించి ప్రాక్టికల్ నాలెడ్జ్, ప్రాజెక్టులు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేయగా వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమం నూతన విద్యార్థుల భవిష్యత్ ప్రయాణానికి స్ఫూర్తిదాయకమైన ఆరంభంగా నిలిచింది.




## రామచంద్ర కళాశాలను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** టానమస్ హోదాతో కళాశాల విద్యా ప్రమాణాలు మరింత ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని సంయుక్త సంచాలకులు (జెడి) ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్.రాజేంద్ర సింగ్ అన్నారు. కళాశాల విద్యా కమిషనర్ దేవసేన ఆదేశాల మేరకు జెడి రాజేంద్ర సింగ్ మంగళవారం శ్రీ రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యా కార్యక్రమాలు విద్యార్థుల నమోదు మౌలిక వసతులను పరిశీలించి కళాశాల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేడీ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి విద్యా ప్రగతి, భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకున్నారు. ఏఈడిపి కోర్సుల్లో విద్యార్థుల నమోదును మరింత పెంచేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమై ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా క్రమశిక్షణతో కృషి చేయాలని జేడీ సూచించారు. 'జిజ్ఞాస' స్టడీ ప్రాజెక్టుల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొని పరిశోధనా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజం స్థానిక సమస్యలు పర్యావరణం సంస్కృతి తదితర అంశాలను అధ్యయనం చేసి వినూత్నమైన ప్రాజెక్టులను రూపొందించాలని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత విశ్లేషణాత్మక ఆలోచన సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు.కళాశాలకు యు జి సి అటానమస్ హోదా లభించడం పట్ల జేడీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బందిని అభినందించారు. అటానమస్ హోదా కళాశాల విద్యా ప్రగతికి ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొంటూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. అలాగే బిఎ కోర్సుల్లో అన్ని సీట్లు పూర్తిగా నిండడం, బీకాం కోర్సులో 100 సీట్లకు విద్యార్థుల నమోదు పూర్తవడం పట్ల కళాశాల యాజమాన్యాన్ని అధ్యాపకులను అభినందించారు. విద్యార్థులు కళాశాలపై చూపుతున్న నమ్మకానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం కళాశాలలోని వివిధ తరగతి గదులను విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా వసతులను అధ్యాపకుల విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించిన జేడీ వాటి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.



## రెండు మండలాలకు తహసీల్దార్ భవనాలు

**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల, కన్నెపల్లి మండలాలకు తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి రూ.2.25 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నిధులు మంజూరయ్యేలా కృషి చేసినట్లు చెప్పారు. నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ను పునరుద్ధరించాలి

- బల్దియా కమిషనర్ టి. వెంకన్న
- మొక్కలు నాటిన బల్దియా కమిషనర్



**వరంగల్, కార్పొరేషన్ మహా;** బాలసముద్రం రెండు పడకల గదుల సముదాయంలో ఏర్పాటు చేసిన సీవేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ)ను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురావాలని బల్దియా కమిషనర్ టి. వెంకన్న ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం బాలసముద్రంలోని రెండు పడకల గదుల సముదాయాన్ని సందర్శించిన కమిషనర్, అక్కడి 300 కేఎల్‌డీ సామర్థ్యం గల ఎస్‌టీపీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌ను పునరుద్ధరించేందుకు అవసరమైన టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అనంతరం 59వ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో నిర్వహించిన అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని, స్థానిక కాలనీ ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు అవెన్యూ ప్లాంటేషన్‌ను ప్రోత్సహించాలని కమిషనర్ సూచించారు.ఈ పర్యటనలో సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఇన్‌చార్జి హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేందర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్పందన తదితరులు పాల్గొన్నారు.

# వెకేషన్ లుక్‌లో సాయి రమ్య పసుపులేటి సందడి

తెలుగు నటి, డిజిటల్ కంటెంట్ క్రియేటర్ సాయి రమ్య పసుపులేటి మరోసారి తన అందంతో అభిమానులను ఆకట్టుకున్నారు. ఇటీవల వెకేషన్‌లో భాగంగా సముద్ర తీరంలో దిగిన ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. తెల్లటి ఇసుక తీరంలో, ఎత్తైన కొబ్బరి చెట్ల మధ్య సేదతీరుతూ కనిపించిన రమ్య.. సింపుల్ అండ్ స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకున్నారు. నల్లటి దుస్తులకు అనుగుణంగా స్కర్ట్‌ను జతచేసి, మెడలో షెల్ పెండెంట్, తలపై సన్‌గ్లాసెస్‌తో కనిపించారు. సహజమైన చిరునవ్వుతో ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాయి రమ్య పసుపులేటి 2018లో విడుదలైన 'హుషారు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ తర్వాత వెబ్ సిరీస్‌లు, సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'బీఎఫ్ఎఫ్' వెబ్ సిరీస్ ద్వారా డిజిటల్ ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. 'మైల్స్ ఆఫ్ లవ్', 'కమిట్‌మెంట్' వంటి చిత్రాల్లోనూ నటించి మెప్పించారు. ఇటీవలి కాలంలో విభిన్న కథాంశాలతో తెరకెక్కిన చిత్రాల్లో భాగమవుతూ తన నటనా పరిధిని పెంచుకుంటున్నారు. 'గామి', 'మారుతీనగర్ సుబ్రమణ్యం', 'సోలో బాయ్' వంటి సినిమాల్లో కనిపించారు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండే రమ్య.. తన వెకేషన్ ఫొటోలు, వ్యక్తిగత విశేషాలను అభిమానులతో పంచుకుంటుంటారు. ప్రస్తుతం ఆమె తాజా ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.



# బడ్జెట్ కాదు.. కంటెంటే సినిమాకు అసలైన బలం

**హైదరాబాద్, మహా:** సినిమా భారీగా ఉండాలంటే కోట్లాది రూపాయలు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. సినిమాకు ఉన్న బడ్జెట్ దాని స్థాయిని నిర్ణయించదని, కథ, కంటెంట్‌నే సినిమా విజయాన్ని నిర్దేశిస్తాయని స్పష్టం చేశారు. బలమైన కథ, మంచి కంటెంట్ ఉంటే ప్రేక్షకులు సినిమా బడ్జెట్‌తో సంబంధం లేకుండా థియేటర్లకు వస్తారని దర్శకులకు సూచించారు.

**'కొరియన్ కనకరాజు' సక్సెస్ మీట్‌లో వ్యాఖ్యలు**

'కొరియన్ కనకరాజు' విజయోత్సవ కార్యక్రమానికి హాజరైన చిరంజీవి.. చిత్ర పరిశ్రమలో పెరుగుతున్న నిర్మాణ వ్యయం, భారీ బడ్జెట్లపై తన అభిప్రాయాలను వెల్లడించారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసినంత మాత్రాన సినిమా పెద్దదైపోదని అన్నారు. సినిమాను భారీగా చూపించాలనే ఉద్దేశంతో అవసరానికి మించి ఖర్చు చేయడం వల్ల నిర్మాతలపై ఆర్థిక భారం పెరుగుతుందని పేర్కొన్నారు.

కథలో విషయం ఉంటే.. పరిమిత బడ్జెట్‌తో రూపొందించిన సినిమా కూడా భారీ విజయాన్ని అందుకోవచ్చని చిరంజీవి అన్నారు. ప్రేక్షకులు సినిమా ఎంత ఖర్చుతో తీశారనే దానికంటే.. తెరపై కనిపించే కథ, భావోద్వేగం, వినోదం, పాత్రలు తమను ఎంతగా ఆకట్టుకున్నాయన్నదే చూస్తారని చెప్పారు.

**పరిమిత బడ్జెట్‌తో సినిమాలు తీయాలి**

చిత్ర పరిశ్రమ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి దర్శకుడు పరిమిత బడ్జెట్‌లో సినిమాలు రూపొందించడం అలవాటు చేసుకోవాలని చిరంజీవి సూచించారు. నిర్మాతలు పెట్టే ప్రతి రూపాయికి తగిన విలువ తెరపై కనిపించేలా చూడాల్సిన బాధ్యత దర్శకులు, చిత్ర బృందంపై ఉందన్నారు. అవసరమైన చోట మాత్రమే ఖర్చు చేయాలని, కథకు అవసరం లేని హంగులు, ఆర్భాటాల కోసం నిర్మాతలపై అదనపు భారం మోపకూడదని సూచించారు. నిర్మాణ వ్యయం అదుపులో ఉంటే సినిమా విజయవంతమైనప్పుడు నిర్మాతకు, పరిశ్రమకు కూడా ఎక్కువ ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు.

**నిర్మాతల పట్ల గౌరవం ఉండాలి**

సినిమా నిర్మాణానికి పెట్టుబడి పెట్టే నిర్మాతల పట్ల దర్శకత్వ శాఖకు ప్రత్యేక గౌరవం ఉండాలని చిరంజీవి అన్నారు. నిర్మాతలే సినిమాకు ప్రాణదాతలని పేర్కొంటూ.. వారి పట్ల దర్శకులకు భయం, భక్తి ఉండాలని వ్యాఖ్యానించారు.

నిర్మాత పెట్టే డబ్బు వెనుక ఎన్నో ఆశలు, బాధ్యతలు ఉంటాయని, ఆ పెట్టుబడిని జాగ్రత్తగా వినియోగించాల్సిన బాధ్యత దర్శకుడిపై ఉంటుందని చెప్పారు. సినిమా విజయంతో పాటు నిర్మాతకు ఆర్థికంగా న్యాయం జరిగేలా చిత్ర నిర్మాణం సాగాలని సూచించారు.





**బడ్జెట్ పెరిగితే విజయం ఖాయం కాదు**

ఇటీవలి కాలంలో భారీ బడ్జెట్ సినిమాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో చిరంజీవి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. నిర్మాణ వ్యయం పెరుగుతున్న కొద్దీ సినిమాపై అంచనాలు, వసూళ్ల ఒత్తిడి కూడా పెరుగుతుందని, అందుకే కథకు సరిపడే బడ్జెట్‌ను మాత్రమే కేటాయించడం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.

"సినిమా ఎంత పెద్దదో దాని బడ్జెట్ చెప్పదు.. అందులోని కంటెంట్ చెబుతుంది" అనే చిరంజీవి వ్యాఖ్యలు ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారాయి. నిర్మాతల ఆర్థిక ప్రయోజనాలను కాపాడుతూ, బలమైన కథలకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా దర్శకులు ఆలోచించాల్సిన అవసరాన్ని ఆయన వ్యాఖ్యలు మరోసారి గుర్తుచేశాయి.

# జూనియర్ ఎన్టీఆర్‌కు భుజానికి శస్త్రచికిత్స

హైదరాబాద్: టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు ఆందోళన కలిగించే వార్త వెలువడింది. భుజానికి తీవ్ర గాయం కావడంతో వైద్యుల సూచన మేరకు ఆయన శస్త్రచికిత్స చేయించుకోనున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ కిమ్స్ ఆసుపత్రిలో రేపు ఎన్టీఆర్‌కు సర్జరీ నిర్వహించనున్నట్లు ఆయన కార్యాలయం అధికారికంగా వెల్లడించింది. ప్రస్తుతం నిపుణులైన వైద్యుల బృందం ఎన్టీఆర్‌కు చికిత్స అందిస్తోంది. శస్త్రచికిత్స అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు వివరాలు వెల్లడిస్తామని కార్యాలయం తెలిపింది. ఈ విషయం తెలియడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఎన్టీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.





# తెలుగు ప్రేక్షకుల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను

సూర్యహైదరాబాద్: కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన 'విశ్వనాథ్ & సన్స్' ప్రీరిలీజ్ వేడుకలో కోలీవుడ్ స్టార్ భావోద్వేగంగా మాట్లాడారు. తెలుగు ప్రేక్షకులు గత 28 ఏళ్లుగా తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. శివకుమార్ కుమారులైన తమను తెలుగు ప్రజలు సొంత కుటుంబ సభ్యుల్లా ఆదరించారని పేర్కొన్నారు.'గజినీ'లో సంజయ్ రామస్వామి పాత్రకు 20 ఏళ్ల క్రితం తెలుగు ప్రేక్షకులు అందించిన ఆదరణను గుర్తుచేసుకున్న సూర్య.. అదే తరహా వింటేజ్ మ్యాజిక్‌ను మళ్లీ చూపించాలనే ఉద్దేశంతో దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ ఈ చిత్రాన్ని రూపొందించారని తెలిపారు. సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్‌లో ఆరు నెలలు గడిపిన అనుభవం తన జీవితంలో ప్రత్యేకంగా నిలిచిపోతుందని చెప్పారు.దర్శకుడు వెంకీ అట్లూరి కథ, రచనపై సూర్య ప్రశంసలు కురిపించారు. ఆయనతో భవిష్యత్‌లో మరిన్ని సినిమాలు చేయాలని ఉందన్నారు. 'సూర్య సన్నాఫ్ కృష్ణన్'కు తెలుగు ప్రేక్షకులు చూపించిన ప్రేమనే ఆగస్టు 14న విడుదల కానున్న 'విశ్వనాథ్ & సన్స్'కు కూడా అందించాలని సూర్య కోరారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com